VISION BHARATH REPORTER
విభారే
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారే" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE: 9494498787,9440232308.

విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY


ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 16-07-2023 సంపుటి : 04 సంచిక : 276 పేజీలు : 8 వెల : రూ 3-00

# ఎపిని గంజాయి నుంచి రక్షించండి

**ఎక్కడకి వెళ్లినా..గంజాయి మీద ఫిర్యాదులే**
**పాదయాత్రలో మహిళలు ఫిర్యాదులు చేస్తున్నారు**
**గవర్నర్ నజీర్‌ను కలిసి ఫిర్యాదు చేసిన లోకేశ్**

విజయవాడ,జూలై15 : రాష్ట్రంలో విచ్చలవిడి గంజాయి లభ్యతపై గవర్నర్‌కు టిడిపి యువనేత లోకేశ్ ఫిర్యాదు చేశారు. ఏపీలో వ్యవస్థీకృతంగా సాగుతున్న గంజాయి సాగు, రవాణా గురించి గవర్నర్‌కు నారా లోకేష్ ఫిర్యాదు చేశారు. సుమారు అరగంట సేపు గవర్నర్ అబ్దుల్ నజీర్ తో లోకేష్ సమావేశం అయ్యారు. దేశంలో ఎక్కడా గంజాయి దొరికినా మెడిన్ ఏపీ అనే అంటున్నారని.. పాదయాత్రలో గంజా యి వినియోగం వల్ల నాశనమైన కుటుం బాల వ్యధలు తన దృష్టికి వచ్చాయని గవర్నర్ తెలిపారు. గవర్నర్‌తో లోకేశ్ భేటీ కావడం ఇదే తొలిసారి. ఏపీ గంజాయి రాష్ట్రంగా మారకుండా చర్యలు తీసుకోవాలని రాజ్‌భవన్‌లో గవర్నర్‌కు టీడీపీ నేత ఫిర్యాదు చేశారు. పాదయాత్ర లో రాష్ట్రం ఎక్కడపడితే అక్కడ విచ్చలవి డిగా గంజాయి దొరుకుతుందంటూ మహిళలు, యువనేత లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలోగంజాయికి సంబంధించిన వివరాలను సీడీ, పెన్ డ్రైవ్ రూపంలో గవర్నర్‌కు ఇచ్చారు. లోకేశ్‌తో పాటు టీడీపీ నేతలు నక్కా ఆనందబాబు, మాజీ మండలి చైర్మన్ షరీఫ్, కొల్లు రవీంద్ర.. గవర్నర్‌ను కలిసిన వారిలో ఉన్నారు. గవర్నర్‌కు ఫిర్యాదు అనంతరం లోకేశ్ తిరిగి యువగళం పాదయాత్రకు బయలుదేరి వెళ్లనున్నారు. ఏపీలో ఎక్కడ ఏ ఘటన జరిగినా దానికి కారణం గంజాయి మత్తేనన్నారు. సీఎం జగన్ నివాసానికి సమీపంలో జరిగిన ఘటనలకు గంజాయి మత్తే కారణమని గుర్తుచేశారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు గంజాయి మత్తులోనే తన డ్రైవర్ సుబ్రమణ్యాన్ని చంపేశాడని.. ఉడ్తా పంజాబ్ సినిమా తరహాలో ఇప్పుడు ఉడ్తా ఏపీ అంటు న్నారని విమర్శించారు. ఇన్ని ఘటనలకు గంజాయి కారణంగా ఉంటే.. సీఎం జగన్ డీజీపీని పిలిచి కనీసం వివరాలు కూడా అడగలేదన్నారు. ఆర్జీవీ తీసే



సినిమాపై రివ్యూ చేయడానికి జగనుకు సమయం ఉంది కానీ.. గంజాయి నివారణకు చర్యలు తీసుకోవడానికి లేదా..? అని లోకేష్ ప్రశ్నించారు. జగన్, వైసీపీ నేతల సహకారంతోనే గంజాయి వినియోగం పెరుగుతోంద న్నారు. పోలీస్ వ్యవస్థ అంత కఠినంగా ఉంటే గంజాయి కారణంగా ఘటనలు ఎందుకు జరుగుతున్నాయని.. ప్రశ్నిం చారు. ఏపీలో క్రైమ్ రేట్ పెరగడానికి గంజాయే కారణమని.. సీఎం ఇంటి సమీపంలో పార్క్ చేసిన వాహనాలను గంజాయి మత్తులో తగులబెట్టేస్తున్నారని గుర్తు చేశారు. చిన్న పిల్లలకు గంజాయి అలవాటు చేస్తున్నారు...తర్వాత ఆ పిల్లలనే డీలర్లుగా మారుస్తున్నారని ఆరోపి ంచారు. 2021-22 సంవత్సరంలో 18 వేల కేజీలకు పైగా గంజాయిని పట్టుకున్నట్టు లెక్కలు చెబుతున్నా యన్నారు. రెండు వేల కిలోమీటర్ల పాదయాత్ర చేశాక.. గంజాయి ఎంత విచ్చలవిడిగా దొరుకుతు ందో అర్థమైం దన్నారు. ఈ విషయాలన్నీ గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని మీడియాకు లోకేష్ తెలిపారు. తన పాదయాత్ర సందర్భంగా వైసీపీ నేతలు కించపరిచే విధంగా ప్లెక్సీలు పెడుతున్నారు..టీడీపీ నేతలపై భౌతిక దాడులకూ పాల్పడుతు న్నారన్నా రు. వైసీపీ నేతలు మా మీద దాడులు చేస్తున్నారు.. వాళ్ల ప్లెక్సీలకు సీఐ స్థాయి అధికారులతో భద్రత కల్పిస్తున్నారని ఆరోపించారు. రాజ్యాం గానికి లోబడే వలంటీనా ఎవరైనా పని చేయాల్సిం దేనని.. ప్రభుత్వం దగ్గర ఇప్పటికే సమాచారం ఉందని.... మళ్లీ వలంటీర్లు వ్యక్తిగత సమాచారం సేకరిం చాల్సిన అవసరమేముందని లోకేష్ ప్రశ్నించారు. వలంటీర్లను రాజకీయ కార్యకలాపాలకు వాడకూడదని.. స్పష్టం చేశారు. ప్రభుత్వ ఖజానా నుంచి వలంటీర్లకు వేతనం ఇస్తున్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాల న్నారు. వలంటీర్ల వ్యవస్థ రాజ్యాంగేతర వ్యవస్థగా మారకూడదనేది మా పార్టీ విధానం... ఉన్న వ్యవస్థలతో సమన్వయం చేసుకుని వలంటీర్ తరహా వ్యవస్థ ఉండాలనేదే మా విధానమని స్పష్టం చేశారు. ముందస్తు ఎన్నికల గురించి సజ్జలనే అడగాలని లోకేష్ మీడియాకు సూచించారు.

## 17 వ తేదీన "స్పందన" జిల్లా కలెక్టర్ సృజన



కర్నూలు ( ), జూలై 15, ( విభారే న్యూస్ ):- కర్నూలు జిల్లా కేంద్రంలో ఈనెల 17 వ తేదీ సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సునయన ఆడిటోరియంలో "స్పందన" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా స్పందన కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఉక్కు పరిశ్రమల ఏర్పాటు తక్షణావసరం

**నిరుద్యోగ యువత ఆశలపై నీళ్ల చల్లరాదు**

విజయవాడ,జూలై15: దేశంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం ముఖ్యం. అలాగే ఈ విషయంలో కొంత నష్టం లేదా కష్టం కలిగిన యువతకు ఉపాధి లక్ష్యంగా ముందుకు సాగాలి. అంతేగానీ వీటి ఏర్పాటు సాధ్యం కాదనుకుంటే దేశంలో లక్షలాదిగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదని చెపడం వల్ల యువతో ఆందోళన నెలకొని ఉంది. అలాగే స్థానకంగా లభ్యమవుతున్న ముడిసరుకుని విదేవాలకు తరలిస్తున్న తీరును అడ్డుకునేలా లేదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదంటూ కాలయాపన చేయడం సరికాదు. అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో అపారమైన ఇనుప ఖనిజ నిల్వలున్నాయనీ, అనంతపురం గనుల ఖనిజం నాణ్యత ఎక్కువనీ మెకాన్ సంస్థ నిర్ధారించింది. కడప ఉక్కు కర్మాగారానికి ఆ ఖనిజ నిక్షేపాలను కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధతనూ తెలిపింది. వీటన్నిటి ఆధారంగా కడప ఉక్కు కర్మాగార ఏర్పాటు సాధ్యమేనని మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. ఇలాంటి విషయాల్లో కాలయాపన చేసి చివరికి చేతులెత్తేయడం ద్వారా బృహత్తర లక్ష్యాన్ని దెబ్బతీయడం కాకా మరోటి కాదు. ఇలా చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉన్న అవకాశాలను దెబ్బతీయడం తప్ప మరోటి కాదు.

## వాలంటీర్లపై అవగాహన లేకుండా పవన్, బాబు మాట్లాడుతున్నారు: వైవీ సుబ్బారెడ్డి

విశాఖపట్నం: ఏపీలో వాలంటీర్లపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా వాలంటీర్లు నిరసనలు తెలిపారు.పవన్ దిష్టిబొమ్మలను దగ్ధం చేసి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో పవన్ వ్యాఖ్యలపై మంత్రులు, ఎమ్మెల్యేలు సీరియస్ అయ్యారు.ఇక, తాజాగా వైవీ సుబ్బారెడ్డి.. పవన్ కామెంట్స్‌పై ఘాటుగా స్పందించారు. శనివారం వైవీ సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలో వాలంటీర్ వ్యవస్థను దేశం మొత్తం ప్రశంసిస్తోంది. నీతి ఆయోగ్ సమావేశంలో వాలంటీర్లను అభినందించారు. వాలంటరీ వ్యవస్థను ప్రధాని మోదీ సైతం కొనియాడారు. అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా వాలంటీర్లు పనిచేస్తున్నారు.జన్మభూమి కమిటీలా వాలంటీర్ల వ్యవస్థ దోపిడీలకు పాల్పడలేదు. కరోనా వ్యాప్తి సమయంలో ప్రాణాలకు తెగించి వాలంటీర్లు ప్రజలకు సేవ చేశారు. వాలంటీర్ల వ్యవస్థపై మా పార్టీ బహిరంగ చర్చకు సిద్ధం. వాలంటీర్లపై అవగాహన లేకుండా పవన్, చంద్రబాబు మాట్లాడుతున్నారు. చంద్రబాబు స్క్రిప్ట్ మేరకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వాలంటీర్లపై విమర్శలు చేస్తున్నారు అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## పోలవరం ప్రాజెక్టుపై ఎల్లోమీడియా విషం చిమ్ముతోంది: మంత్రి అంబటి

తాడేపల్లి: పోలవరం ప్రాజెక్టుపై ఎల్లోమీడియా విషం చిమ్ముతోందని మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. దాని కాంట్రాక్టు రామోజీరావు బంధువు నుంచి పోయిందని కక్ష కట్టారని అన్నారు.ప్రాజెక్టు పూర్తి చేయాలనే తపనతో సీఎం జగన్ చిత్తశుద్ధితో పని చేస్తున్నారని చెప్పారు. కరోనా టైంలో కష్టాలు వచ్చినా కీలక నిర్మాణాలు పూర్తి చేశామని పేర్కొన్నారు. లోయర్ కాఫర్ డ్యాం, అప్పర్ కాఫర్ డ్యాం, స్పిల్ వే, అప్రోచ్ ఛానల్ నిర్మాణం పూర్తి చేసిన ఘనత జగన్‌దని చెప్పారు.డయా ఫ్రం వాల్ నిర్మాణం వరదల వల్ల కొట్టుకుపోలేదని మంత్రి అంబటి స్పష్టం చేశారు. కేవలం చంద్రబాబు నిర్లక్ష్యం, కమిషన్ల వలనే కొట్టుకుపోయిందన్నారు. ఆ విషయాలను రామోజీ ఎందుకు రాయటం లేదు? అని ప్రశ్నించారు. దెబ్బతిన్న డయాఫ్రం వాల్‌కి మరమ్మత్తు చేయటమా? కొత్తది నిర్మాణమా అనే దానిపై సీడబ్ల్యూసీ ఆలోచిస్తోందని చెప్పారు. కాఫర్ డ్యాంలు పూర్తి కాకుండా డయాఫ్రం వాల్ కట్టొచ్చని మీ పత్రికలో రాయగలరా? అని ప్రశ?నించారు.పయ్యావుల కేశవ్‌కి లోకేష్ కన్నా తక్కువ బుర్ర ఉందని, అందుకే పిచ్చిగా మాట్లాడుతున్నారని మంత్రి ఎద్దేవా చేశారు. రూ.900 కోట్లు మాయం అయ్యాయని వాపోతున్నారు.. ఆర్.ఈ.సీ. కాంట్రాక్టును ఒకసారి చదువుకుంటే వాస్తవాలు తెలుస్తాయని మంత్రి అంబటి తెలిపారు. అన్నిస్థాయిల్లోనూ పనులను చెక్ చేసిన తర్వాతనే నిధులు విడుదల చేశారని వెల్లడించారు. చట్టం ప్రకారమే నిధులు విడుదల చేశారని, అందులో తప్పేమీలేదని అంబటి చెప్పారు.' పవన్‌కళ్యాణ్ నిన్న తణుకు సభలో మరోసారి ఊగిపోయాడు.

## బిజెపి రాష్ట్రరథసారథిని కలిసిన కోడుమూరు అసెంబ్లీ నాయకులు:- వేల్పులగోపాల్





కర్నూల్ ప్రతినిధి జులై 15 విభారే న్యూస్ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా గౌరవనీయులు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి పదవి బాధ్యతలు స్వీకరించడంతో కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గానికి సంబంధించిన భారతీయ జనతా పార్టీ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి వేల్పులగోపాల్ యొక్క ఆధ్వర్యంలో నియోజకవర్గానికి సంబంధించినటువంటి ముఖ్యనాయకులంతా కలిసి శనివారం విజయవాడ నగరంలో ఉన్నటువంటి రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యాలయానికి వెళ్లి వారిని గౌరవపూర్వకంగా అభినందించడం జరిగింది. ఈసందర్భంగా వేల్పులగోపాల్ మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గంలో ఉన్నటువంటి సమస్యలను నాయకులు కార్యకర్తలు యొక్క సమన్వయంతో పార్టీ బలోపేతం కోసం ఇప్పటివరకు విశేషమైనటువంటి కృషి చేస్తూ రావడం జరిగింది అయితే రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికలలో కోడుమూరు నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడమే ప్రధానమైనటువంటి లక్ష్యంగా ముందుకు పోతుందని చెప్పడం జరిగింది ఆతర్వాత రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి నియోజకవర్గ ముఖ్య నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే కాలంలోనే తప్పనిసరిగా కోడుమూరు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయాలి దానికోసం మీరు ఎటువంటి కార్యక్రమాలు చేపట్టిన రాష్ట్ర శాఖనుంచి పూర్తి సహకారం ఉంటుంది అంతేకాకుండా నేను కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కోడుమూరు నియోజకవర్గంలో మీరు చేపట్టినటువంటి ప్రతి ఒక్క కార్యక్రమంలో భాగస్వామిని అవుతాను నియోజకవర్గంలో ఉన్నటువంటి కార్యకర్తలకు భరోసాగా ఉంటూ మనమంతా సమిష్టిగా ఏకమై రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మన సత్తా చాటాలని ముఖ్య నాయకులు ఉద్దేశించి వారు మాట్లాడటం జరిగింది ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రమౌళి ఓబీసీ మోర్చా జోనల్ ఇన్చార్జి మురళినాయుడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉల్చాల లక్ష్మణ్ నాయుడు జిల్లా కార్యదర్శి పరశు రాముడు ఉపసర్పంచ్ తిమ్మరాజు లీగల్ సెల్ కన్వీనర్ మోహన్ రెడ్డి జిల్లా నాయకులు అశోక్ ధనుంజయ మండలాల అధ్యక్షులు ఈరన్న మల్లేష్ నాయుడు మండల నాయకులు భాస్కర్ భూపాల్ మధు ఆనంద్ వెంకటేష్ రాముడు డమామ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్, ఫ్రాన్స్ సంబంధాల్లో మహా విప్లవం

పారిస్ జూలై 15 భారత్-ఫ్రాన్స్ సంబంధాల్లో విప్లవాత్మక పరిణామం జరిగింది. ఇరు దేశాల ద్వైపాక్షిక సహకారం మరింత బలోపేతమయ్యే విధంగా యుద్ధ విమానం ఇంజిన్‌ను సంయుక్తంగా అభివృద్ధి చేయబోతున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫ్రెంచ్ ప్రెసిడెంట్ ఎమ్మాన్యుయేల్ మేక్రన్ ద్వైపాక్షిక చర్చల అనంతరం దీనికి సంబంధించిన ప్రకటన వెలువడింది.భారత్-ఫ్రాన్స్ సంయుక్తంగా యుద్ధ విమానం ఇంజిన్‌ను అభివృద్ధి చేయడం కోసం ఫ్రెంచ్ ఏవియేషన్ కంపెనీ సాఫ్రాన్, భారత దేశానికి చెందిన రక్షణ రంగ పరిశోధన, అభివృద్ధి సంస్థ ఈ ఏడాది చివరిలోగా ఓ ప్రణాళికను రూపొందిస్తాయి. ఇండియన్ మల్టీ రోల్ హెలికాప్టర్ ప్రోగ్రామ్ లో భాగంగా ఫ్రాన్స్‌లోని సాఫ్రాన్ హెలికాప్టర్ ఇంజిన్‌తో కలిసి హెవీ లిఫ్ట్ హెలికాప్టర్స్ మోటరైజేషన్ కోసం పారిశ్రామిక సహకారాన్ని ఇరు దేశాలు పెంపొందించుకుంటాయి. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఫ్రాన్స్‌లోని సాఫ్రాన్ హెలికాప్టర్ ఇంజిన్ మధ్య ఒప్పందం కుదిరింది. భారత్-ఫ్రాన్స్ మధ్య ఉన్న పరస్పర నమ్మకం స్ఫూర్తితో ఈ వెంచర్స్‌ను కుదుర్చుకున్నట్లు ఈ ప్రకటనలో తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం బదిలీలో ఇండో-ఫ్రాన్స్ అనుభవం ఆధారంగా క్రిటికల్ కాంపొనెంట్స్, టెక్నాలజీ బిల్డింగ్ బ్లాక్స్‌ను పంచుకోవడం, ఉమ్మడిగా అభివృద్ధి చేయడంలో ఇరు దేశాలకు పరస్పర విశ్వాసం ఉన్నట్లు తెలిపింది.భారత దేశం 26 రఫేల్-ఎం నావల్ ఫైటర్ జెట్స్ కొనడం గురించి ఈ డాక్యుమెంట్‌లో వెల్లడించలేదు. కానీ భారత వైమానిక దళం కోసం భారత దేశం కొనుగోలు చేసిన 36 రఫేల్ యుద్ధ విమానాలను సకాలంలో భారత దేశానికి అందించడం గురించి మాత్రమే తెలిపింది.మేక్రన్‌తో సంయుక్త మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ, రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు మూల స్తంభం రక్షణ సంబంధాలేనని చెప్పారు. పరస్పర నమ్మకానికి ఇది చిహ్నమని చెప్పారు. 'మేక్ ఇన్ ఇండియా', 'స్వయంసమృద్ధ భారత దేశం' కార్యక్రమాల్లో ముఖ్యమైన భాగస్వామి ఫ్రాన్స్ అని తెలిపారు. జలాంతర్గాములైనా, నావికా దళ విమానాలైనా, తాము కలిసికట్టుగా అభివృద్ధి చేసి, అందుబాటులోకి తీసుకురావాలనుకుంటున్నామని, కేవలం తమ అవసరాలు మాత్రమే కాకుండా మిత్ర దేశాల అవసరాలను కూడా తీర్చాలని కోరుకుంటున్నామని తెలిపారు.

## 40వ వార్డు కార్పొరేటర్ విక్రమసింహారెడ్డి అధ్యక్షతన స్వేచ్ఛ సర్వేక్షన్ ఫీడ్ బ్యాక్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది

కర్నూలు, జులై 15విభారె న్యూస్ : కర్నూలు జిల్లా సంతోష్ నగర్ లో 40వ వార్డులో పొదుపు సంఘం మహిళలతో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా వారి అభిప్రాయ సేకరణ నిర్వహించడం జరిగింది కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్ చేస్తున్న పలు మంచి కార్యక్రమాలపై వారు మంచి స్పందన వ్యక్తం చేశారు× మహిళలు పెద్ద ఎత్తున తరలి రావడం జరిగింది ఈ ప్రోగ్రాం లో పాల్గొన్నారు మున్సిపల్ కార్పొరేషన్ లో పలు మంచి కార్యక్రమాలు చేపట్టి కర్నూలు లో పలు కార్యక్రమాలు చేపట్టి క్లీన్ అండ్ గ్రీన్ గా తీర్చిదిద్దుతున్నారని వారి స్పందన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విక్రమసింహారెడ్డి , ఎంహెచ్ఓ విశ్వేశ్వర్ రెడ్డి , శానిటైజింగ్ సూపర్వైజర్ నాగరాజు , శానిటైజింగ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# సంపాదకీయం

ఆదివారం 16-07-2023

## ప్రతిపక్షాల ఐక్యతకు ప్రాతిపదిక కావాలి !

ప్రధాని నరేంద్రమోదీని వ్యతిరేకిస్తున్న, బీజేపీని దాని ప్రస్తుత భావజాలాన్ని వ్యతిరేకిస్తున్న వారంతా తాజా రాజకీయాలతో పాటు..ఆయా రాష్ట్రాల్లో తాము అనుసరిస్తున్న పాలనా విధానాలు సరైనవా కావా అన్నది కూడా చర్చించాలి. బెంగళూరు వేదికగా రెండురోజులపాటు జరుగనున్న విపక్షాల ఐక్యతా భేటీలో రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సమస్యలు....ఆయా రాష్ట్రాల్లో తాము ఎంతవరకు విజయం సాధించామన్నది ముందుగా చర్చించాలి. తామాంతా కరెక్ట్...మోడీ మాత్రమే కారెక్ట్ కాదన్న భావనా సరికాదు. ఈ ప్రాతిపది కన ముందుకు పోతే ప్రజల్లో సానుభూతి పొందలేరు. అలాగే కాంగ్రెస్ కూడా తమ పదేళ్ల యూపిఎ పాలనా వైఫల్యాలను చర్చించాలి. ముందుగా ఆత్మవిమర్శ చేసుకుంటేనే మంచిది. అప్పుడే ప్రజలు కూడా విపక్షాలను విశ్వసిస్తారు. ఇకపోతే మోడీని మించి ఇంతకన్నా మంచి పాలన అందించగలమన్న భావన కలిగించేందుకు ఏం చేస్తారన్నది కూడా చెప్పగలగాలి. ఆయా సమస్యలపై విధాన ప్రకటన రావాలి. అలా వస్తారా అన్నదీ అనుమానమే. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న నేతలంతా గతంలో దేశాన్ని ఏలిన వారే. అలాగే మోడీని వ్యతిరేకిస్తున్న వారంతా ప్రాంతీయ పార్టీలు పెట్టి ఆయా రాష్ట్రాల్లో పాలన సాగిస్తున్నవారే. వారెవ్వరూ అద్భుతాలు సృష్టించడం లేదు. జాతీయ స్థాయిలో బీజేపీకి వ్యతిరేకంగా కూటమి కట్టాలనే ఏ ప్రాజెక్ట్ అయినా సరే.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాతిపదికగా చేసుకోవలసి ఉంటుంది. అందుకే ప్రతిపక్ష ఐక్యత కోసం ప్రయత్నాలకు మరోసారి ఇప్పుడు ఊతం దొరికినట్లయింది. ప్రధానంగా ఈ అంశాల పట్ల మనకు స్పష్టత ఉంటే తప్ప ప్రతిపక్ష ఐక్యత గురించి చర్చించడం అర్థరహితమే అవుతుంది. ప్రతిపక్షంగా ఎవరిని లెక్కించాలి? ఎలాంటి ఐక్యత గురించి మనం మాట్లాడుతున్నాం? ముఖ్యంగా మోదీ నేతృత్వంలోని బీజేపీతో తలపడటానికి ప్రతిపక్ష ఐక్యత అనేది మనకు అవసరమేనా? ఎలాంటి ప్రతిపక్షం అవసరం? అన్న విషయాలపై చర్చించాలి. ఏ పార్టీనైనా, ఏ వ్యక్తినైనా ఒకటిగా చేయడమే ప్రతిపక్షం అనే భావన అసాధ్యమే కాదు.. అది వ్యతిరేక ఫలితాలను తీసుకొస్తుంది. పైగా ప్రతిపక్షం అనే విశాలమైన చట్రం పరిధిలో ఉన్న వ్యక్తులు, నేతలందరి అహాలను, ఆకాంక్షలను, ఎత్తుగడల ను సామరస్యపూర్వకంగా ఐక్యపర్చడం అనేది మానవ సాధ్యం కాని పని. ఒకవేళ ఇలాంటి అద్భుతం సాధ్యపడినప్పటికీ, ఇలాంటి కూటమిని కలిపి ఉంచడం అనేది దాని రాజకీయ ప్రయోజనాలకు చాలా భారంగా పరిణమిస్తుందన్నది స్పష్టం. మరోవైపున ఇలాంటి మొత్తం ప్రతిపక్ష ముఠాతో ఒంటరిగా పోరాడు తున్న అసహాయ వీరుడిగా మోదీ కీర్తి మరింత పెరిగే అవకాశం కూడా ఉంది. ఎందుకంటే ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా కూటమి కట్టి జనతాపార్టీని ఏర్పాటు చేసినా పట్టుమని రెండేళ్లు కూడా నిలపలేక పోయారు. ఆనాటి జయప్రకాశ్ నారాయణ్‌తో నితీశ్ కుమార్ తనను తాను పోల్చుకునేందుకు చేస్తున్న యత్నాలు కూడా ఫలించవు. అందుకే మోడీ చేస్తున్నదేమిటి..దానికి విరుద్దంగా తాము ఏం చేయగలమో చెప్పడానికి సిద్దంగా ఉండాలి. కేవలం కలసి కూర్చుని మోడీని దెబ్బకొట్టడమే లక్ష్యంగా ఐక్యత సాధ్యం కాదని కూడా గుర్తించాలి. ఎలాంటి ఐక్యతతో కూడిన కూటమి ఏర్పాడాలి అనే అంశాన్ని ప్రతిపక్షం చాలా సమర్థంగా చర్చించాలి. ఓట్లు సాధించుకుని వచ్చే వారే ఈ కూటమిలో బలమైన అభ్యర్థులుగా ఉంటారనేది సుస్పష్టం. అంతకుమించి కాంగ్రెస్ లేకుండా, అనేకసార్లు ఇప్పటికే రాష్ట్రాల్లో బీజేపీని ఓడించిన ముఖ్యమైన ప్రాంతీయ పార్టీలు లేకుండా ఏర్పడే ప్రతిపక్ష కూటమి అర్థరహితంగానే ఉంటుంది. సామూహిక లక్ష్యం కోసం వ్యక్తిగత లేక పార్టీపరమైన ఆకాంక్షలను వదులుకోవడానికి సిద్ధపడటం మాత్రమే ఇలాంటి ఐక్యతకు గీటురాయిగా ఉంటుంది. అలాగే, ప్రతిపక్షం అనే భావనకు నిర్వచనం రాజకీయ పార్టీలకు మాత్రమే పరిమితం కారాదు. పార్టీలతో సంబంధంలేని వ్యక్తులే బీజేపీ ఆధిపత్య ధోరణికి నిజమైన ప్రతిపక్షంగా ఉంటున్నారన్న వాస్తవాన్ని మనం మర్చిపోకూడదు. ఈ ఒక్కసారి కలసి పోటీ చేయాలన్న బంధంతో వస్తే ప్రజలు కదూఅ వారిని విశ్వసించరు. ఎన్నికల పొత్తును కుదుర్చుకోవడం అనే పరిధిని దాటి దీర్ఘకాలికంగా రాజకీయ ఐక్యతను కలిగి ఉండేలా పటిష్టమైన విధానాలను అనుసరించగలగాలి. ప్రతిపక్ష ఐక్యత అంటే ఇంతవరకు సాధారణం గా ఉంటున్న అవగాహన ఏమిటంటే సీట్ల పంపకం, ఓట్లను రాబట్టడం కోసం బీజేపీయేతర పక్షాలు ఎన్నికల కు ముందస్తుగా కూటమి గట్టడం అని మాత్రమే తెలుసు. ప్రజలు కూడా ఇదే అర్థంలో తీసుకుంటున్నారు. వీరంతా మోడీని గద్దె దించేందుకే కలస్తున్నారన భావనలో ఉన్నారు. బిజెపిని సిద్దాంతపరంగా, భారత్‌ను మరింత బలిమి చేసేదిగా ఐక్యత అన్నది రావాలి. కామన్ సివిల్ కోడ్‌ను గుడ్డిగా వ్యతిరేకించడం, 370 ఆర్టికల్ పునరుద్ధరిస్తామని చెప్పడం వంటి చర్యలను ప్రజలు ఎప్పటికీ సహించరు. ఇలాంటి నిర్ణయాల్లో ప్రజల మనోభావాలనకు అనుగుణంగా సాగాలి. దేశాన్ని మతపరంగా,కులాల పరంగా ఇంకా బలహీనం చేసే బదులు ప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చే విధానాలను గట్టిగా నిలబెట్టాలి. దేశంలో ఎన్నికల ఐక్యత కంటే రాజకీయ ఐక్యత అవసరం ఎక్కువగా ఉంటోంది. రాజకీయ ఐక్యతను ప్రదర్శించడం ఇప్పుడు ప్రతిపక్షానికి చాలా అవసరం. ప్రత్యేకించి బీజేపీతో ఇటీవలికాలంలో విసిగిపోయి ఉన్న ఓటర్లకు మోదీ వ్యతిరేక నేతలపై విశ్వాసం కూడా కలగడం లేదు. ఎందుకంటే వారంతా గతంలో పాలన చేసిన వారే. కేవలం కర్నాటకలోనో, హిమాచల్‌లోనో కాంగ్రెస్ గెలిచిందన్న భావనలో ఐక్యతకు పాటుపడాలనుకోవడం కూడా స్వార్థమే అవుతుంది. ప్రతిపక్ష నేతలు అర్థవంతంగా ఐక్యత కుదుర్చుకోగలరా అని ఓటర్లు సందేహిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలు మరింత మెరుగైన, సుస్థిరమైన ప్రభుత్వాన్ని కేంద్రంలో ఏర్పర్చగలవా అని వీరు సందేహిస్తున్నారు. కనీసం కొంత కాలమైనా ప్రతిపక్షాలు కలిసి ఉంటాయా అని కూడా ప్రజలు సందేహంలో ఉన్నారు. కాబట్టి ఒక నిర్దిష్ట ప్రయోజనం, పరస్పరం ఆమోదించిన ఎజెండా, మాత్రమే ప్రతిపక్షంలో విశ్వాసాన్ని పెంచ గలదు. ఇది మాత్రమే తమ మధ్య విభేదాలను పక్కనబెట్టి తాము పాలించడానికి ప్రత్నామ్నాయ శక్తిగా ఉండగలం అనే భరోసాను ఓటర్లకు అందిస్తుంది.

## సీజనల్ వ్యాధుల నియంత్రణకు పటిష్ట చర్యలు

### జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్



నంద్యాల మా ప్రతినిధి జూలై 15 విభారె న్యూస్ :–దోమ కాటు ద్వారా చికున్ గున్యా, మలేరియా, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వీటి నియంత్రణకు ముందస్తు జాగ్రత్త పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటే వ్యాధులను నియంత్రించే అవకాశం ఉందన్నారు. వారానికి ఒకసారి డ్రైడేను పాటించి దోమలను అరికట్టాలన్నారు. నీరు నిల్వ ఉండే నీటి కుంటల యందు కిరోసిన్ లేదా ఆయిల్ బాల్స్ ను వేసి దోమల వ్యాప్తిని నియంత్రించాలన్నారు. రాత్రి నిద్రించే సమయాలలో దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంట్లోకి దోమలు రాకుండా కిటికీలకు, తలుపులకు మెష్ లు బిగించడంతోపాటు రాత్రి వేళల్లో మస్కిటో కాయిల్స్, రీఫిల్స్ వినియోగించాలని కలెక్టర్ తెలిపారు. వేపాకు పొగ పెట్టడం ద్వారా కూడా దోమలను నియంత్రించవచ్చున్నారు. ఎయిర్ కూలర్లు, ఫ్రిడ్జు, ఫ్లవర్ వాజ్ లలో నిలువ వున్న నీటిని తరచూ మార్చుతూ ఉండాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, నీటి పాత్రలు, నీటి తొట్లు, పశువుల నీటి తొట్లు మొదలగు వాటిపై మూతలు ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. పూల కుండీలు, వాడి పడేసిన కొబ్బరి బొండాలు, పాత టైర్లు, కూలర్లు, ప్లాస్టిక్ టీ కప్పులు, గ్లాసులు, కుండ పెంకులు, సీసాలు మొదలైన వాటియందు నీరు నిల్వ లేకుండా చేయడం ద్వారా దోమ గుడ్లు పెట్టకుండా నివారించవచ్చున్నారు. ఇంటి ముందు మురికి కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## హింసపై మహిళల పోరుయాత్ర.




కర్నూలు, జులై 15విభారె న్యూస్ :మహిళల రక్షణ కోసం రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 28 నుండి రాష్ట్ర వ్యాప్తంగా పోరుయాత్ర చేపడుతున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి తెలిపారు. శనివారం నగరంలోని సుందరయ్య భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో మహిళలపై రోజురోజుకు పెరిగిపోతున్న హింసను నిర్మూలించాలని ఐద్వా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రెండు మహిళా జాతలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూలై 28 నుండి ఆగస్టు 8వ తేదీ వరకు ఈ జాతాలు నిర్వహించి ఎనిమిదో తేదీ విజయవాడలో మహిళలతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. మహిళ వ్యతిరేకి మోడీ అనే నినాదంతో మహిళల చట్టాలు అమలు చేసి, హక్కులు కల్పించాలని, బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరుతూ అన్ని జిల్లాల్లో ఈ జాతాలు నిర్వహిస్తున్నమన్నారు. అంతలోపు అన్ని జిల్లాల్లో జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించి సమస్యలను చర్చించాలన్నారు. ఆడపిల్లలపై హింసలు జరుగుతున్నాయని ఓర్వకల్ మండలం నన్నూరులో ఇద్దరు కోడళ్లను కుటుంబ సభ్యులే హత్య చేసిన సంఘటన చూశామన్నారు. గోనెగండ్ల మండలం గంజహళ్లి గ్రామంలో 13 సంవత్సరాల బాలికపై అత్యాచారం చేసిన ఇంతవరకు కేసు నమోదు చేయలేదన్నారు. కోసిగి లో ప్రభుత్వ పాఠశాలలో టీచర్ గా పని చేస్తున్న ఆమెపై అత్యాచారయత్నం చేసిన వారిపై ఇంతవరకు కేసు నమోదు చేయలేదని ఆరోపించారు. అనంతపురంలో రాప్తాడు లో మహిళల సంరక్షణ అధికారిగా ఉన్న మహిళ దళితున్ని వివాహం చేసుకున్నారని చంపేసిన ఘటన జరిగింది .పెద్ద ఎత్తున జరుగుతున్న హింసలను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అందు కారణమైన మత్తు మందులను నిషేధం విధించి, అన్నింటిపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. వీటిపై అధ్యయనం చేయటానికి ఒక కమిషన్ను నియమించి అందు న్యాయ నిపుణులు ఉండాలని వారు చేసిన సిఫారసులతో రాష్ట్ర ప్రభుత్వం మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. మహిళలపై జరుగుతున్న హత్యలు, దాడులకు సంబంధించిన కేసులను అన్నింటిని ఫాస్ట్ ట్రాక్ కోర్టులకు అప్పజెప్పి తక్షణము శిక్షలు పడేటట్లు చూడాలని ఆమె డిమాండ్ చేశారు. ఆగస్టు 17 న ఢిల్లీలో బాధిత మహిళలతో న్యాయ నిపుణులతో సమావేశం జరుగుతుందని అన్నారు, అక్టోబర్ ఐదు న ఢిల్లీలో భారీ ప్రదర్శన సభ నిర్వహిస్తున్నామని దీనికి సహకరించి మద్దతు ఇవ్వాలని, ఆర్థికంగా తోడ్పాటు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ సభలో మహిళలు ప్రత్యక్షంగా పాల్గొని జయప్రదం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలోఐద్వా జిల్లా కార్యదర్శి ఎన్ అలివేలు, జిల్లా కమిటీ సభ్యులు కె. ఎస్. పద్మ ,పి.ఎస్. సుజాత, కె. అరుణ లు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి మెప్పు పొందేందుకే జూపూడి వ్యాఖ్యలు

### జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎన్ సి బజారన్న



కర్నూల్ ప్రతినిధి జులై 15 విభారే న్యూస్‌మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్ రావు గారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దగ్గర మెప్పు పొందేందుకు జగన్మోహన్ రెడ్డి జపం చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎన్ సి బజారన్న విమర్శించారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రిక ప్రకటన విడుదల చేస్తూ అసైన్డ్ భూములు 22 సంవత్సరములు అనుభవిస్తున్న దళితులకు సర్వహక్కులు కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనకు జూపూడి ప్రభాకర్ గారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటినుండి ఏ ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకోలేదని ఇది చారిత్రాత్మకమైన నిర్ణయం అని ముఖ్యమంత్రి వద్ద మెప్పు పొందేందుకు జూపూడి ప్రభాకర్ గారు మాట్లాడడం జరిగిందని ఆయన ఐదు సంవత్సరములు ఎమ్మెల్సీగా మూడు సంవత్సరములు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా ఉన్నారని ప్రస్తుతం ప్రభుత్వ సలహాదారుగా ఉన్నారని కానీ రాష్ట్రంలో దళితులపై దాడులు హత్యలు, అత్యాచారాలు జరుగుతున్న ఏనాడూ పెదవి విప్పని జూపూడి ప్రభాకర్ రావు గారు ఈరోజు ఈ విధంగా మాట్లాడటం దళితులను కించపరచడమేనని, నేడు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు దళితుల పైన దాడులు భూకబ్జాలు ఆక్రమణలు జరుగుతున్న అసెంబ్లీలో గాని ముఖ్యమంత్రి వద్ద గాని ఏనాడు ప్రశ్నించిన పాపాన పోలేదని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ హయాంలో దళితులకు రాష్ట్రంలోనే కాకుండా దేశం మొత్తం మీద దళితులకు లక్షల ఎకరాలు భూ పంపిణీ చేశారని, గృహ నిర్మాణాలు చేపట్టారని వారికి ఎన్నో రాయితీలు కల్పించారని ఇందిరమ్మ ఇల్లు ఇప్పటికీ పేద ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచాయని జూపూడి ప్రభాకర్ రావు గారు ఇవన్నీ గమనించాలని నేడు వైసిపి ప్రభుత్వం దళితులకు సంబంధించిన 27 పథకాలను రద్దు చేసిన పెదవి విప్పని జూపూడి గారు ముఖ్యమంత్రి మన్ననలు పొంది రాబోవు ఎన్నికలలో ప్రత్యక్షంగా గెలిచే సత్తా లేదని ఎమ్మెల్సీగా నామినేటెడ్ పదవి పొందడానికి ముఖ్యమంత్రి జపం చేస్తున్నారని మీరంటే దళితులకు గౌరవం అని కానీ మీరు దళితులకు ద్రోహం చేస్తున్నారని దళితులకు అన్యాయం జరుగుతున్న నోరు విప్పని మీరు ఇప్పటికైనా కళ్ళు తెరచి దళితుల పక్షాన నిలబడితే బాగుంటుందని బజారన్న గారు తెలియజేశారు.

## అని రాజా, నిషా సిద్దు, దీక్ష దివేది లపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

### ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య( ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు ) డిమాండ్





కర్నూలు, జులై 15విభారె న్యూస్ :గత రెండు నెలల నుండి మణిపూర్లో జరుగుతున్న అల్లర్లను పరిశీలించడానికి వెళ్లిన మహిళా సమైక్య జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అన్ని రాజా, జాతీయ ఉపాధ్యక్షురాలు నిషా సిద్గు, అద్వకేట్ దీక్ష దివేది, పైన మణిపూర్ బిజెపి ప్రభుత్వం అక్రమంగా బనయించిన కేసులు ఎత్తివేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య ( ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ) రాష్ట్ర సమితి పిలుపు మేరకు కర్నూలు నగర సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు గిడ్డమ్మ, నగర అధ్యక్ష కార్యదర్శులు శ్రావణి వరలక్ష్మిలు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి ఉద్దేశపూర్వకంగా ఆధిపత్య వర్గమైన మొయితి అనేవారు మైనార్టీలుగా ఉన్న కుకి అనే గిరిజన ప్రజల మీద దాడులకు పాల్పడుతూ హింసాత్మక సంఘటనలు జరుగుతా ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ అటువైపు చూడకుండా కనీసం అల్లర్లను అదుపు చేయడానికి ప్రయత్నించకుండా విదేశీ టూర్లు తిరుగుతూ మణిపూర్లో ప్రజలు చనిపోతా ఉన్న పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు బిజెపి నాయకులు ప్రధాని నరేంద్ర మోడీని విశ్వగురు అంటూ రష్యా ఉక్రెన్ యుద్ధాన్ని ఆపిన ఘనుడు ధీరుడు అని గొప్పలు చెప్పుకునే విశ్వగురువు దేశంలోని మణిపూర్ అల్లర్లను ఆపడానికి ఎందుకు ప్రయత్నించడం లేదని వారు విమర్శించారు అసలు ఆ రాష్ట్రంలో ఏం జరుగుతుందని ప్రజలు ఎందుకు ఇంత హింసకు పాల్పడుతున్నారని నిజ నిర్ధారణకు వెళ్లినటువంటి మహిళా సమైక్య జాతీయ ప్రధాన కార్యదర్శి అని రాజా, జాతీయ ఉపాధ్యక్షురాలు నిషా సిద్గు, అద్వకేట్ దీక్ష దివేది లపైన బిజెపి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటు అన్నారు బిజెపి ప్రభుత్వ విధానాలు అమ్మ పెట్టదు అడుక్కుతినివ్వదు అన్న చందంగా ఉన్నాయని గొడవలు ఆపాల్సినటువంటి నిర్లక్ష్యం వహించడంతో మహిళా సమైక్య తరఫున అల్లర్లను ఆపే ప్రయత్నం చేస్తే అక్రమ కేసులు పెడతారా అంటూ వారు ప్రశ్నించారు ఇప్పటికైనా దేశ ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పందించి మణిపూర్ లో అల్లర్లను ఆపడమే కాకుండా ప్రజలకు శాంతియుత జీవనం గడిపేందుకు అవకాశాలు మహిళా సమైక్య నాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని లేని పక్షంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య నగర నాయకురాళ్లు అమీనాభి, నాగేశమ్మా, రేణుకమ్మ మద్దమ్మా, అంజనమ్మ, గాయత్రి, అంషద్ బేగం, ఆసియా బేగం, పాల్గొన్నారు.

## గిరిజనులకు విశ్వవిద్యాలయ ఉపకులపతి పదవులు ఇవ్వాలి

### ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టీ ఎస్ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప

కర్నూలు, జులై 15విభారె న్యూస్ :రాష్ట్రంలో త్వరలో భర్తీ చేయనున్న విశ్వవిద్యాలయ ఉపకులపతి పోస్టుల భర్తీలో గిరిజనులకు ఇవ్వాలని శనివారం విజయవాడలో ఉపముఖ్యమంత్రి/గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పిడిక రాజన్నదొర ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్(టీ ఎస్ ఫ్) రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల్లో కులాల వారిగా పదవులు ఇస్తున్న తరుణంలో త్వరలో భర్తీ చేయనున్న విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ పదవులు గిరిజనులకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంగం జాతీయ కార్యదర్శి రమణ, గిరిజనులు ఉద్యోగుల సంగం రాష్ట్ర అధ్యక్షుడు మెడ శీను, టీ ఎస్ ఫ్ నాయకులు రవినాయక్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## సచివాలయంలో జగనన్న సురక్ష ధ్రువీకరణ పత్రాలను పంపిణీ.




ఎమ్మిగనూరు జూలై 15 విభారే న్యూస్. స్థానిక ఇందిరానగర్ సచివాలయం, హెచ్ బీ ఎస్ కాలనీ సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించారు. క్యాంపు నందు ప్రజలకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కె ఎస్ రఘు, మున్సిపల్ కమిషనర్ ఎన్. గంగిరెడ్డి, తహసిల్దార్ ఆంజనేయులు, కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాఖండ్‌లో ఎడతెగని వర్షాలు.. విరిగిపడుతున్న కొండచరియలు.. యమునోత్రి, గంగోత్రి రహదారుల మూసివేత



డెహ్రాడూన్: ఉత్తరాది రాష్ట్రాల్లో ఎడతెగకుండా వర్షం పడుతోంది. దాంతో లోయలు, కొండలతో కూడిన చార్‌ధామ్ మార్గాల్లో కొండచరియలు విరిగిపడుతున్నాయి. ముఖ్యంగా యుమునోత్రి, బద్రీనాథ్ మార్గాల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉన్నది. వర్షాల కారణంగా చామి పట్టణ సమీపంలో యమునోత్రి హైవే 123 పై కొండచరియలు విరిగిపడ్డాయి. దాంతో ఆ హైవేను పూర్తిగా మూసివేశారు.అదేవిధంగా బద్రీనాథ్ మార్గంలో కూడా వర్షాలవల్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. చమోలీ జిల్లాలో పలుచోట్ల హైవేపై కొండచరియలు విరిగిపడ్డాయి. దాంతో ఆ మార్గాన్ని కూడా తాత్కాలికంగా మూసివేశారు. పితోరగఢ్ జిల్లాలో కూడా దార్చులా–తవాఘాట్–లిపులేఖ్ రహదారిలోని ఐదారు ప్రాంతాల్లో పెద్ద పెద్ద బండరాళ్లు విరిగిపడ్డాయి. దాంతో ఆ రహదారిని కూడా మూసివేశారు.

## కూరగాయల ధరల పెరుగుదలకు మియా ముస్లింలే కారణం: అస్సాం సీఎం హిమంత



గువాహటి: అస్సాంలో కూరగాయల ధరలు పెరగడానికి మియా ముస్లిం (తూర్పు బెంగాల్ నుంచి వలస వచ్చిన ముస్లింలు) కమ్యూనిటీనే కారణమని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఆరోపించారు. గ్రామాల్లో కూరగాయల ధరలు తక్కువగానే ఉన్నాయని, వాటిని పట్టణాలకు తీసుకొచ్చేసరికి ధరలు పెరిగాయని చెప్పారు. వ్యాపారులంతా ధరలు పెంచుతున్నారని, అందులో ఎక్కువగా మియా ముస్లింలే ఉన్నారని పేర్కొన్నారు.మియా వర్గం వారు స్థానిక కూరగాయల మార్కెట్లను నియంత్రణలోకి తెచ్చుకున్నారని, అస్సాం ప్రజల నుంచి వారు అధిక ధరలు వసూలు చేస్తున్నారని హిమంత ఆరోపించారు. ఒకవేళ అస్సాం యువత కూరగాయలు అమ్మితే, వారు తోటి అస్సాం ప్రజలకు తక్కువ రేట్లకే విక్రయిస్తారని పేర్కొన్నారు. అస్సాం యువత ముందుకు వస్తే, మియా ముస్లిం వ్యాపారాలను నగరం నుంచి తరిమేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అస్సాంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సంగతి తెలిసిందే.

## టమాటాలు అమ్మి.. నెల రోజుల్లోనే కోటీశ్వరుడైన రైతు

ముంబై : దేశ వ్యాప్తంగా టమాటా ధరలు ఆకాశాన్నంటిన సంగతి తెలిసిందే. టమాటా పండ్లను సామాన్యుడు కొనలేని పరిస్థితి నెలకొంది. కానీ టమాటా రైతులు మాత్రం భారీ లాభాలు గడించారు. మహారాష్ట్ర, కర్ణాటకలోని టమాటా రైతులు రెండు నెలల వ్యవధిలోనే కోటీశ్వరులుగా మారారు. ఊహించని విధంగా ఆదాయం సమకూరడంతో ఆ రైతులు సంతోషంగా ఉన్నారు.మహారాష్ట్ర పుణె జిల్లాలోని తుకారాం భాగోజీ గయాకర్ అనే రైతు 13 వేల క్రేట్ల టమాటాలను నెల రోజుల్లో అమ్మేశాడు. ఇందుకు గానూ రూ. 1.5 కోట్ల ఆదాయం వచ్చింది. తుకారానికి 18 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. కాగా, 12 ఎకరాల్లో టమాటా పంటను పండించాడు. ఈ పంటను పండించేందుకు తన కుటుంబం మొత్తం కష్టపడిందని తుకారాం తెలిపాడు. ఇక టమాటా పంటను చీడపీడల నుంచి కాపాడుకునేందుకు ఎప్పటికప్పుడు ఫర్టిలైజర్స్ వాడినట్లు పేర్కొన్నాడు.ఇక శుక్రవారం ఒక్కరోజే 900 క్రేట్ల టమాటాలు విక్రయించి రూ. 18 లక్షలు సంపాదించాడు. ఇలా పుణెలోని చాలా మంది టమాటా రైతులు కోటీశ్వర్లుగా మారారు. మొత్తంగా పుణెలో ఒక్క నెలలోనే రూ. 80 కోట్ల విలువ చేసే టమాటా విక్రయాలు జరిగాయని రైతుల కమిటీ తెలిపింది. ఈ నెల రోజుల వ్యవధిలోనే 100 మంది మహిళలకు పైగా ఉపాధి లభించింది.



## ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పేటెంట్: భట్టి విక్రమార్క



హైదరాబాద్: ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ విషయంలో తెలంగాణకు న్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీయేనని చెప్పారు.ఇందిరాభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. విభజన చట్టం ప్రకారమే కాంగ్రెస్ 53 శాతం విద్యుత్‌ను తెలంగాణకు కేటాయించిందని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత గత తొమ్మిదేళ్లలో భారాస ఎమ్మెల్యేలు బాగా సంపాదించారని భట్టి ఆరోపించారు." రాష్ట్రంలో అందుతున్న సాగునీరంతా కాంగ్రెస్ చలవే. గతంలో కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల నుంచే సాగునీరు అందుతోంది. కొత్తగా కట్టిన ప్రాజెక్టుల నుంచి ఎకరం భూమికి కూడా నీరు అందడం లేదు. ప్రజల అవసరాలే కాంగ్రెస్ పార్టీ అజెండా. ఏఐసీసీ ఆదేశాల మేరకు మార్చి 16 నుంచి జూలై 2 వరకు 1364 కి.మీ మేర 'పీపుల్ మార్చ్' పాదయాత్ర చేశాను. అడుగడుగునా ప్రజలు తమ ఇబ్బందులు చెప్పారు. పేదలకు ధనికులకు మధ్య భారీ వ్యత్యాసం ఉంది. ఆ అంతరాన్ని తగ్గించేందుకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కృషి చేసింది. భారాస ప్రభుత్వంలో అది జరగడం లేదు. త్వరలో అన్ని ప్రాజెక్టులను సందర్శిస్తాం.అక్కడ నిలబడి సెల్ఫీలు తీసుకుంటాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేపట్టిన ప్రాజెక్టులు, వాటికైన ఖర్చు, తద్వారా జరిగిన ప్రయోజనాలను ప్రజలకు తెలియజేస్తాం" అని భట్టివిక్రమార్క అన్నారు.

## నేనే ప్రిగోజిన్ స్థానంలో ఉంటే..: వాగ్నర్ బాస్ గురించి బైడెన్ ఆసక్తికర వ్యాఖ్యలు



వాషింగ్టన్: వాగ్నర్ గ్రూప్ అధినేత ప్రిగోజిన్ భవితవ్యంపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తనదైన శైలిలో స్పందించారు. ఆయనపై విషప్రయోగం జరగొచ్చేమోనంటూ వ్యాఖ్యలు చేశారు.ఇటీవల ప్రిగోజిన్ చేసిన తిరుగుబాటు, ఆ తర్వాత పరిణామాలను ఉద్దేశించి బైడెన్ ఈ విధంగా స్పందించారు.'ప్రిగోజిన్ ఎక్కడున్నారో అమెరికాకు తెలీదు. అతడి స్థానంలో నేనుంటే.. నేను తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉంటాను. నా మెనూపై ఓ కన్నేసి ఉంచుతాను' అంటూ ప్రిగోజిన్‌పై విష ప్రయోగం జరగొచ్చేమోనన్న సందేహాన్ని వ్యక్తం చేశారు. 'ఇక సరదా మాటలన్నీ పక్కన పెడితే.. రష్యాలో ప్రిగోజిన్)భవిష్యత్తు ఏంటో ఎవరికీ కచ్చితంగా తెలీదని నేను భావిస్తున్నాను' అని అన్నారు.రష్యా సైన్యంతో కలిసి ఉక్రెయిన్ యుద్ధంలో పోరాడుతోన్న వాగ్నర్ గ్రూప్.. జూన్ 24న తిరుగుబాటుకు దిగిన విషయం తెలిసిందే. దానిలో భాగంగా రొస్తోవ్–ఆన్–డాన్ నగరంలోని రష్యా సైనిక కార్యాలయాన్ని ఆధీనంలోకి తీసుకుంది. మాస్కోలోని సైనిక నాయకత్వాన్ని కూలదోసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. బెలారస్ అధ్యక్షుడు లుకషెంకో మధ్యవర్తిత్వంతో ఈ తిరుగుబాటు ఆగిపోయింది.దీని తర్వాత రష్యా అధ్యక్షుడు పుతిన్–ప్రిగోజిన్ మధ్య చర్చలు జరిగాయి. తర్వాత పుతిన్ ఓ పత్రికతో మాట్లాడుతూ.. 'వాగ్నర్ పీఎంసీ అనేది లేదు. మా చట్టాలు ప్రైవేటు సైన్యాలకు అనుమతి ఇవ్వవు. వాస్తవానికి వాగ్నర్ గ్రూపు ఉంది. కానీ, చట్టం దృష్టిలో మాత్రం అటువంటి సంస్థ లేదు. దీనిని చట్టపరం చేయడం ఓ ప్రత్యేకమైన విషయం. ఆ విషయాన్ని స్టేట్ డూమా చర్చించాల్సి ఉంటుంది' అని పేర్కొన్నారు. అలాగే వాగ్నర్ బాధ్యతల నుంచి ప్రిగోజిన్‌ను పక్కన పెట్టినట్లు తెలుస్తోంది.మరోవైపు.. ప్రిగోజిన్‌పై విష ప్రయోగం జరగొచ్చని గతంలోనూ ఊహాగానాలు వినిపించాయి. ఆ మధ్య పుతిన్‌ను ఎదిరించిన ప్రతిపక్ష నేత అలెక్సీ నవానీ సహా కొందరిపై విషప్రయోగం జరిగినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే బైడెన్ (ఃతిటవని) దీనిపై స్పందించారు.

## పరీక్ష చేస్తుండగా.. పేలిపోయిన జపాన్ రాకెట్ ఇంజిన్

టెక్నాలజీ పరంగా జపాన్ ఎంతో అభివృద్ధి చెందింది. అంతరిక్ష ప్రయోగాల విషయంలోనూ అగ్రదేశాలకు పోటీనిస్తూ వస్తోంది ఈ దేశం. అంతటి పేరు ప్రఖ్యాతులున్న జపాన్‌కు అంతరిక్ష ప్రయోగాల పరంగా మరోసారి అపజయమే ఎదురైంది.జపాన్‌కు చెందిన అంతరిక్ష సంస్థ అభివృద్ధి చేస్తున్న ఒక రాకెట్ ఇంజిన్ పరీక్ష సమయంలో పేలిపోయింది. అధికారుల తెలిపిన వివరాల ప్రకారం, ఈ పేలుడులో ఎవరూ గాయపడలేదు.రెండో దశ ఇంజిన్‌కు సంబంధించిన గ్రౌండ్ టెస్ట్ ప్రారంభమైన ఒక నిమిషం తర్వాత ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు తెలిపారు. అసలేం జరిగిందంటే.. ఖ్యుషు దీవిలో యుచినోరా స్పేస్ సెంటర్ నుంచి ఉదయం 9.50 నిమిషాలకుఎప్సిలాన్–6 రాకెట్ రాకెట్ ఇంజిన్‌ను పరీక్షిస్తుండగా పేలిపోయింది. ఈ పేలుడు గురించి జపాన్ ఏరోస్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీ ఉదయం 9.57 గంటలకు అధికారికంగా ప్రకటించింది.అకిటా ప్రిఫెక్చర్‌లోని నోషిరో టెస్టింగ్ సెంటర్, జపాన్ ఏరోస్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీ ప్రకారం, పెరుగుతున్న ఉపగ్రహ ప్రయోగ మార్కెట్లో పోటీతత్వాన్ని పెంపొందించడానికి ప్రస్తుత ఎప్సిలాన్ సిరీస్‌కు వారసుడిగా ఎప్సిలాన్ ూ ను అభివృద్ధి చేస్తోంది. గత ఏడాది ప్రయోగించినప్పుడు విఫలమైన ఎప్సిలాన్–6 రాకెట్‌ను అభివృద్ధి చేసి 'ది ఎప్సిలాన్–ఎస్ పేరిట జపాన్ సిద్ధం చేసింది. ఇప్పుడు ఆ రాకెట్ పరీక్షల దశలో పేలిపోయింది. పేలుడు అనంతరం ఉత్తర ఆకితా ప్రాంతంలోని ఈ పరీక్షా కేంద్రం పరిసరాల్లో భారీ ఎత్తున మంటలు, పొగలు వ్యాపించాయి.



## దయచేసి అలా చేయకండి..! ప్రజలను కోరిన ఢిల్లీ సీఎం



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ భారీ వర్షాలతో అతలాకుతలం అయ్యింది. సరదా కోసం వరద ప్రవాహంలో ఈత కొట్టడం, సెల్ఫీల కోసం ప్రయత్నించవద్దని ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రజలను కోరారు.నగరంలోని ముకుంద్‌పుర్ ప్రాంతంలో ముగ్గురు పిల్లలు వరద నీటిలో ఈత కొట్టేందుకు ప్రయత్నించి మరణించిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన సీఎం ప్రజలను ఇలాంటి చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. "చాలా చోట్ల వరద ప్రవాహంలో కొందరు ఈత కొడుతున్నట్లు, సెల్ఫీలు(బవశ్రీటతివబ), వీడియోల కోసం ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ విధమైన చర్యలు ప్రాణాలకు ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. వరద తగ్గుముఖం పట్టినా.. ఆయా ప్రాంతాల్లో మాత్రం పరిస్థితులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఏ క్షణంలోనైనా నీటి ప్రవాహం పెరగవచ్చు. కాబట్టి ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలి. ఇలాంటి చర్యలకు దూరంగా ఉండాలని ప్రతి ఒక్కరినీ కోరుకుంటున్నాను"అని కేజ్రీవాల్ కోరారు.ఇదిలా ఉండగా.. వరదతో కొన్ని రోజులుగా ఉప్పొంగుతోన్న యమునా నదిలో ప్రవాహం కాస్త తగ్గుముఖం పట్టింది. శుక్రవారం 208.20 మీటర్ల వద్ద ఉన్న నీటి మట్టం శనివారం ఉదయానికి 207 మీటర్ల సమీపంలో ఉంది.

## విద్యార్థినిని తాకింది 10 సెకన్లేనంటూ.. నిర్దోషిగా తేల్చి..!



రోమ్: విద్యార్థినిపై లైంగిక వేధింపులకు సంబంధించిన కేసులో ఇటలీ లోని ఓ కోర్టు ఇచ్చిన తీర్పు అందర్నీ నివ్వెరపర్చింది. ఈ కేసులో నిందితుడు కేవలం 10 సెకన్ల కంటే తక్కువ సమయమే ఆ విద్యార్థిని తాకాడని పేర్కొంటూ అతడిని నిర్దోషిగా తేల్చింది.దీంతో ఈ తీర్పుపై పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే..రోమ్‌కు చెందిన ఓ 17 ఏళ్ల విద్యార్థిని స్థానిక ప్రైవేటు స్కూల్లో చదువుతోంది. ఈ స్కూల్లో కేర్‌టేకర్ గా పనిచేస్తున్న 66 ఏళ్ల ఆంటోనియో అవోలా తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని గతేడాది ఏప్రిల్‌లో ఫిర్యాదు చేసింది. ఆ రోజు తాను స్నేహితురాలితో కలిసి స్కూల్లో మెట్లెక్కుతుండగా.. కేర్‌టేకర్ తనతో అసభ్యంగా ప్రవర్తించాడని బాధితురాలు పేర్కొంది. తన వెనుక భాగంపై చేతులతో తడిమి.. తన లోదుస్తులను కిందకు లాగేందుకు అతడు ప్రయత్నించినట్లు తెలిపింది. ఆ తర్వాత తనను పైకెత్తాడని.. తాను భయపడిపోవడంతో జోక్ చేశానంటూ కేర్‌టేకర్ అక్కడి నుంచి వెళ్లిపోయాడని ఫిర్యాదులో పేర్కొంది.దీంతో పోలీసులు ఆంటోనియోపై కేసు నమోదు చేశారు. దీనిపై స్థానిక కోర్టులో విచారణ జరగ్గా.. ఆ విద్యార్థినిని తాను తాకడం నిజమేనని అతడు అంగీకరించాడు. అయితే తాను సరదాగానే అలా చేశానని కోర్టుకు తెలిపాడు. వాదోపవాదాలు విన్న న్యాయస్థానం తాజాగా అతడిని నిర్దోషిగా తేలుస్తూ తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా కోర్టు చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి."కామవాంఛతో తాను ఈ పనిచేయలేదని, కేవలం సరదాగా చేసినట్లు నిందితుడు చెప్పిన వాదనను మేం అంగీకరిస్తున్నాం. అంతేగాక.. బాలికను అతడు కేవలం 5 నుంచి 10 సెకన్ల లోపు మాత్రమే తాకాడు. కాబట్టి దీన్ని నేరంగా పరిగణించడం అనాలోచితమే అవుతుంది" అని వ్యాఖ్యానించిన కోర్టు.. అతడిపై అభియోగాలను కొట్టివేసింది.

## కాంగ్రెస్ కార్యకర్తలకు రేవంత్ రెడ్డి హెచ్చరిక

హైదరాబాద్: గాంధీ భవన్‌లో ఆందోళనలు చేస్తే చర్యలు తప్పవని పార్టీ కార్యకర్తలను పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హెచ్చరించారు. గత కొన్ని రోజులుగా పార్టీ పదవుల్లో తమకు అన్యాయం జరుగుతోందంటూ కొందరు నాయకులు గాంధీభవన్‌లో ఆందోళనలు చేస్తూ వస్తున్నారు.ఇవాళ కూడా గాంధీ భవన్‌కు రేవంత్ వచ్చేసరికి ఆలేరు నియోజకవర్గం తురకపల్లికి చెందిన కొందరు ఆందోళన చేస్తూ కనిపించారు. వారి వివరాలు తెలుసుకున్న తర్వాత ఆందోళనలపై రేవంత్ తీవ్రంగా స్పందించారు.ఆలేరు



నియోజకవర్గంలో 8 మండలాలకు 7 మండలాల అధ్యక్షులను నియోజకవర్గ ఇంఛార్జి బీర్ల ఐలయ్య, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి అనుకూలంగా ఉన్నవారినే నియమించిన విషయాన్ని రేవంత్ గుర్తుచేశారు. ఒక్క మండలం మహిళకు ఇవ్వడాన్ని వ్యతిరేకించడం ఏంటని ప్రశ్నించారు. తక్షణమే ఆందోళన విరమించకుంటే సస్పెండ్ చేసేందుకు వివరాలు సేకరించాలని గాంధీభవన్ ఇంఛార్జి, పీసీసీ ఉపాధ్యక్షుడు కుమార్ రావును ఆదేశించారు. అలాగే మొన్నటి వరకు మండల కమిటీ ప్రెసిడెంట్‌గా ఉన్న శంకర్ నాయక్‌ను సస్పెండ్ చేయాలని రేవంత్ ఆదేశించారు.

## ఎస్సీ వసతి గృహాన్ని పరిశీలించిన ఎంపిడీవో

ఏలూరు వసతి గృహాలలో ఉంటున్న విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని పెదవేగి ఎం పి డి ఓ గంజి రాజ్ మనోజ్ అన్నారు. బాగా చదువుకుని పాఠశాలకు, వసతి గృహానికి, తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి కూచింపూడి సాంఘీక సంక్షేమ ఎస్ సి బాలుర వసతి గృహాన్ని ఆకస్మికం గా పరిశీలించారు. కొద్దిసేపు వసతి గృహ విద్యార్థులకు ట్యూటర్ గా అవతారమెత్తారు. విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి, వారిలో దాగి ఉన్న నైపుణ్యత తెలుకునేందుకు, విద్యార్థుల ఆలోచనా విధానాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వె ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు వసతి గృహాన్ని పరిశీలించినట్టు ఎం పి డి ఓ రాజ్ మనోజ్ తెలిపారు. వసతి గృహం లో విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ అందిస్తున్నారా అని వసతి గృహ వార్డెన్ ని అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం రాత్రి వసతి గృహం లో ఉన్న విద్యార్థుల తో కలిసి డిన్నర్ లో పాల్గొని వంటకాలను రుచి చూసారు. భోజనానంతరం విద్యార్థులతో కొద్దిసేపు మాట్లాడారు. వారి సమస్యలడిగి తెలుసుకున్నారు. ఉదయం బ్రేక్ పాస్ట్ లో రోజువారీ విద్యార్థులకు అందించే అల్పాహారం పై ఆరా తీశారు. వసతి గృహం లో ఎంతమంది విద్యార్థులు ఉంటున్నారు.వారందరికీ సరిపడా టాయిలెట్స్.బాత్ రూమ్ లు సక్రమం గా ఉన్నాయా అని నేరుగా పరిశీలించారు. వసతి గృహం లో విద్యార్థులు పడుకోనే రూమ్ లను పరిశీలించారు.విద్యార్థులకు ప్రభుత్వం అందజేసే దుప్పట్లు. రగ్గలు.జంఖానాలు.బుక్స్ భద్రపరచుకోవడానికి ట్రంక్ పెట్టెలు, కాస్మోటిక్స్ వంటివి సక్రమం గా అందుతున్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

## ప్రభుత్వ పథకాలన్నింటికీ ఆధార్ లింక్

### ఆర్డినెన్స్ జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

అమరావతి, జూలై 15 ప్రభుత్వ పథకాల ద్వారా ఆర్థిక ప్రయోజనాలు, రాయితీలు, సేవలు పొందాలంటే లబ్ధిదారులు తమ ఆధార్ వివరాలను తప్పనిసరిగా ఇవ్వాల్సిందేనని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనిపై తాజాగా ఆర్డినెన్స్ జారీ చేసింది. శుక్రవారం నుంచే ఈ ఆదేశాలు అమలులోకి వస్తాయని తెలిపింది. ప్రజల వ్యక్తిగత సమాచారంతో కూడిన ఆధార్‌కు గోప్యత అవసరమని, దానిని నిర్బంధం చేయకూడదని సుప్రీంకోర్టు ఇప్పటికే రూలింగ్ ఇచ్చింది. అయినప్పటికీ... ఆధార్ సహా ప్రజలకు సంబంధించిన వివరాలను ప్రభుత్వం సేకరిస్తూనే ఉంది. ప్రభుత్వ పథకాల ద్వారా ఆర్థిక ప్రయోజనాలు, రాయితీలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు బట్వాడా చేయడంలో పారదర్శకత, జవాబుదారీతనం కోసం ఆధార్ నంబరు ఉపయోగించాలని కేంద్ర ప్రభుత్వం 2016లో బిల్లు (ఆధార్ యాక్ట్-2016)ను ఆమోదించిందని... దానిని ఇప్పటికే దేశంలోని 16రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. ఇప్పుడు... కేంద్రం ఒత్తిడి మేరకు ఏపీలో కూడా దీనిని అమలు చేస్తున్నామని పేర్కొంటున్నారు.ప్రస్తుతం శాసనసభ సమావేశాలు లేనందున గవర్నర్ ఆమోదంతో ఆర్డినెన్స్ జారీ చేసినట్లు తెలిపారు. ఆధార్ యాక్ట్-2016, దాని సవరణలకు అనుగుణంగా ఒక నిర్దిష్ట కొత్త చట్టం చేయనున్నట్లు ఆర్డినెన్స్‌లో పేర్కొన్నారు. దీన్ని ఏపీ ఆధార్ ఆర్డినెన్స్-2023గా పేర్కొన్నారు. ఈ ఆర్డినెన్స్ అమలులోకి వచ్చిన 3నెలల తర్వాత ఏయే పథకాలకు ఆధార్ తప్పనిసరో వివరిస్తూ జాబితాను ప్రకటిస్తామని తెలిపింది.

# ఏపీలో కాపు కాక...




### పవన్ దూకుడుతో వైసీపీలో టెన్షన్

ఏలూరు, జూలై 15, ఆంధ్రప్రదేశ్ అధికార పార్టీ వైఎస్ఆర్‌సీపీకి జనసేన పార్టీ నిద్ర లేకుండా చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. కాపు సామాజికవర్గం పూర్తిగా దూరమైతే.. గెలుపుపై ఆశలు వదులుకోవాల్సి వస్తుందన్న ఉద్దేశంతో ఉన్న వైఎస్ఆర్‌సీపీ పవన్ కల్యాణ్ దూకుడుతో టెన్షన్ పడుతోంది.దీంతో ఎప్పటికప్పుడు కొత్త కొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అంబటి రాయుడు వంటి వారిని రాజకీయాల్లోకి తీసుకువచ్చి పవన్ కల్యాణ్ కు కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నా... పెద్దగా వర్కవుట్ అవడం లేదు. అవి ఎంత వరకు ఉపయోగపడినా.. కనీసం కాపు ఓట్లలో చీలిక తీసుకు రావాలన్న లక్ష్యంతో ప్రభుత్వ పరంగా వైఎస్ఆర్‌సీపీ కొత్త ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా కాపు ల్లో బాగంగా చెప్పుకునే తూర్పుకాపు, శెట్టిబలిజ వంటి కులాలకు ప్రత్యేకంగా కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేస్తున్నట్లుగా చెబుతున్నారు. కాపు ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇందుకు సంబంధించి త్వరలో విధి విధానాలను ఖరారు చేయనున్నారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. కాపుల సంక్షేమానికి ఏర్పాటయిన కాపు వెల్ఫేర్ కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం ఉప కులాలైన తెలగ, బలిజ, ఒంటరి కులస్తులను చేర్చారు. అయితే వీరితో పాటు తూర్పుకాపు, శెట్టిబలిజ లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుతో పాటు జనాభా దామాషా ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. కాపు కార్పొరేషన్ పరిధిలో 45 నుంచి 60 ఏళ్ల లోపు మహిళలకు ప్రభుత్వం వైఎస్సార్ కాపు నేస్తం పథకం కింద ఆర్థిక చేయూతనందిస్తోంది. బలిజలు, ఒంటరి, తెలగ కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయటం ద్వారా వారిని ఆకట్టుకోవాలని నిర్ణయించారు. నాలుగేళ్లలో కాపుల సంక్షేమానికి రూ. 32 వేల కోట్లు కేటాయించినట్లు ప్రభుత్వం ప్రచారం చేస్తోంది. ఉత్తరాంధ్రలో తూర్పుకాపులు, శెట్టి బలిజలతో పాటు రాయలసీమలో బలిజలు వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్నారు. ప్రత్యేక కార్పొరేషన్‌తో వీరికి వెసులుబాటు కల్పించాలనేది ప్రభుత్వ భావన. ఇప్పటికే బీసీ ఉపకులాలకు 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేశారు. గత సార్వత్రిక ఎన్నికల్లో పాదయాత్ర సందర్భంగా ఆయా వర్గాల నుంచి వచ్చిన విజ్ఞాపనలను తిరగేస్తున్నారు. ఇందులో భాగంగానే కాపు ఉప కులాల కార్పొరేషన్లు ఏర్పాటు కానున్నాయి. ప్రభుత్వమే కొంత కార్పస్‌ఫండ్ కేటాయించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసే అంశం పరిశీలనలో ఉన్నట్లు చెబుతున్నారు. కొత్త కార్పొరేషన్లతో రాజకీయంగా కాపు ఓట్లలో చీలిక సాధ్యమవుతుందని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం అ అగ్రకులాలకు సైతం కార్పొరేషన్లు ఏర్పాటు చేసింది. బీసీ కులాలకు ఏర్పాటు చేసింది. ఎన్ని కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా.. వివిధ పథకాల కింద ఖర్చు పెడుతున్న నిధులను ఈ కార్పొరేషన్ల లెక్కల్లో చూపిస్తున్నారు తప్ప కొత్తగా నిధులు ఇవ్వడం లేదు. చివరికి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద ఇవ్వాల్సిన నిధులను కూడా.. ఇలా అందరికీ ఇచ్చే పథకాలకిందే చూపిస్తున్నారు. దీంతో.. కార్పొరేషన్లకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నట్లుగా చూపిస్తున్నారు తప్ప నేరుగా కేటాయించడం లేదు. మామూలుగా ఏదైనా సామాజిక వర్గ కార్పొరేషన్ అంటే.. ప్రత్యేకంగా నిదులు కేటాయించి.. ఆ సామాజిక వర్గ యువత ఉపాధి కోసం ఆర్థిక సాయం చేస్తారు. గత నాలుగేళ్లుగా పథకాలు తప్ప..అలాంటి సాయం ఏదీ చేయడం లేదు. అందుకే ఇలాంటి కార్పొరేషన్ల వల్ల ఉపయోగం ఉండదన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# ఏపీలో ఇసుక వార్



రాజమండ్రి, జూలై 15, ఇసుక వ్యవహారం ఆంధ్రప్రదేశ్ లో మరో సారి చర్చ నీయాశంగా మారింది. ఈ సారి ఎకంగా సుప్రీం కోర్ట్ ఇసుక తవ్వకాల పై నిషేధం అమలు చేయాలని ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్ లో ఇసుక తవ్వకాల పై నిషేదం విధిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ లో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఇసుక తవ్వకాలను నిషేదించాలంటూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ( ఎన్జీటి) ఇచ్చిన తీర్పు పై స్టే ఇవ్వడానికి సుప్రీం కోర్టు నిరాకరించింది. గత మార్చి 23న ఇసుక తవ్వకాల పై ఎన్జీటీ విధించిన నిషేదాన్ని తొలగించాలంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీం కోర్టు మెట్లు ఎక్కింది. ఎన్జీటి తీర్పు పై స్టే ఇవ్వాలన్న ప్రభుత్వ పిటీషన్ ను న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ సంజయ్ కరోల్ ధర్మాసనం, విచారించి తీర్పును వెలువరించింది. రీచ్‌లలో పాక్షికంగా యంత్రాలతో ఇసుక త్వవకానికి అనుమతి ఇవ్వడం చట్ట విరుద్ధమని ఎన్జీటి పేర్కొంది. బి1, బి2 కేటగిరీల కింద ఇసుక తవ్వకాల కోసం ఇప్పటికే ఇచ్చిన అన్ని రకాల పర్యావరణ అనుమతులను పరిశీలన చేయాలని ఎన్జీటి ఆదేశించింది. రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా సంస్థ పర్యావరణ అనుమతులను పునః పరిశీలన చేయాలని ఎన్జీటి అదేశించింది. రాష్ట్రంలో ఇసుక రీచ్‌ల పరిధిలో పర్యావరణ విధ్వంసం పరిశీలన, అంచనా కోసం ఎన్జీటి నిపుణుల కమిటీని నియమించింది. ఇసుక తవ్వకాలతో పర్యావరణానికి జరిగిన నష్టాన్ని గుర్తించాలని కూడా నిపుణుల కమిటీని ఆదేశించింది. రివర్ బెడ్లు, నదీ తీరాల్లో భారీ యంత్రాలతో మైనింగ్ చేసుకోవచ్చంటూ అనుమతివ్వడంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పర్యావరణ శాఖ కార్యదర్శిని ఆదేశించింది. ఎన్జీటి విధించిన రూ.18 కోట్ల జరిమానాపై మాత్రమే సుప్రీం ధర్మాసనం స్టే విధించింది.సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కారణంగా ఇసుక తవ్వకాలు పరిస్థితి ఎంటన్నది ప్రశ్నార్ధకంగా మారింది. ఇప్పటికే ఇసుక సమస్య రాష్ట్రాన్ని వెంటాడుతోంది. ఇసుక లభ్యత కొంత మేర సమస్యగా మారింది. మరో వైపున సర్కార్ ముందస్తుగానే ఇసుక డంప్ లను ఏర్పాటు చేసింది. నదీ పరివాహక ప్రాంతాల్లో ఇసుక డంపింగ్ యార్డులు ఏర్పాటు చేసి ప్రవేట్ సంస్థల చేతులు మీదగా ఆంధ్రప్రదేశ్ లో ఇసుక తవ్వకాలు చేసి విక్రయాలు చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ లో ఇసుక తవ్వకాలకు సంబందించిన అంశం చాలా కీలకంగా మారింది. ఇసుక ను తెల్ల బంగారంతో పోల్చే పరిస్దితులు ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో ఇసుక అక్రమ తవ్వకాల పై అప్పటి ప్రతిపక్షంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టి నాయకులు భారీ ఉద్యమాలు నడిపించారు. అధికారంలోకి వస్తే ఇసుకను పారదర్శకంగా విక్రయించేందుకు ఏర్పాట్లు చేస్తామని హామి ఇచ్చారు. అదికారంలోకి వచ్చిన తరువాత కూడ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇసుక పై ప్రత్యేకంగా శ్రద్ద చూపించింది. ఇసుకను పారదర్శకంగా ఇచ్చేందుకు అవసరం అయిన అన్ని చర్యలు తీసుకోవటంతో పాటుగా ప్రైవేట్ సంస్దలకు బాధ్యతలను అప్పగించింది. అయితే దీని పై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ప్రైవేట్ సంస్దలకు ఇసుక తవ్వకాలు అప్పగించటం వెనుక రాజకీయ కోణం ఉందని, అందులో అధికార పక్షానికి చెందిన కీలక నేతల ప్రమేయం ఉందని, ప్రదాన ప్రతిపక్షం తెలుగు దేశం పార్టి నేతలు మండిపడుతున్నారు.

## ఆగస్టు 14 కోర్టుకు రావాలంటూ అవినాష్ కు ఆదేశం

కడప, జూలై 14, వివేకా హత్య కేసులో వైఎస్ అవినాష్ రెడ్డికి సిబిఐ కోర్టు శుక్రవారం సమన్లు జారీ చేసింది. ఆగస్టు 14న కోర్టుకు హాజరు కావాలని వైకాపా ఎంపి అవినాష్ రెడ్డికి సమన్లు పంపింది. వివేకా హత్య కేసులో అనుబంధ ఛార్జిషీట్ ను సిబిఐ కోర్టు పరిగణనలోకి తీసుకుంది. అవినాష్ రెడ్డి, వైఎస్ భాస్కర్ రెడ్డి,ఉదయ్ కుమార్ రెడ్డిపై ఛార్జిషీట్ వేసింది. వివేకా హత్య కేసులో 8వ నిందితుడిగా సిబిఐ అవినాష్ రెడ్డిని చేర్చింది.మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యకు చేసిన కుట్రలో నిందితుల పాత్ర స్పష్టంగా ఉందని సీబీఐ దాఖలుచేసిన అభియోగ పత్రంలో పేర్కొన్నట్లు తెలిసింది. హత్యకు డబ్బు సమకూర్చిందెవరో తేలాల్సి ఉందన్న కేంద్ర దర్యాప్తు సంస్థ.. ఈ కేసులో సీబీఐ కోర్టుకు అనుబంధ అభియోగపత్రం సమర్పించింది. ఇందులో ఎ-6గా ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఎ-7గా వై.ఎస్.భాస్కరరెడ్డి, ఎ-8గా వై.ఎస్.అవినాష్‌రెడ్డిలను పేర్కొంది. వివేకా వ్యక్తిగత సహాయకుడిగా పనిచేసిన ఎం.వి.కృష్ణారెడ్డి, వివేకా ఇంట్లో వంటమనిషి లక్ష్మి కుమారుడు ఏదుల ప్రకాష్‌లను ఇదే కేసులో అనుమానితులుగా పేర్కొంది.ఆదేశాల మేరకు సీబీఐ అభియోగపత్రం దాఖలు చేసినా.. ఇంకా దర్యాప్తు కొనసాగించే అవకాశాలున్నాయని తెలుస్తోంది. వివేకా చనిపోయే ముందు రాసిన లేఖలో నిగూఢ వేలిముద్రలనూ గుర్తించడంలో భాగంగా లేఖను కోర్టు నుంచి సీబీఐ తీసుకుని, దిల్లీ ఎఫ్?ఎస్?ఎల్?కు పంపింది. నిన్‌హైడ్రిన్ పరీక్ష ద్వారా వేలిముద్రలను గుర్తించాలని కోరింది. ఎం.వి.కృష్ణారెడ్డి, వంటమనిషి లక్ష్మి కుమారుడు ప్రకాష్‌లను అనుమానితులుగా పేర్కొంది. వీటన్నింటిపై స్పష్టత నిమిత్తం దర్యాప్తును మరికొంతకాలం కొనసాగించే అవకాశాలున్నాయని చెబుతున్నారు. అయితే ఇప్పటి వరకూ ఎలాంటి విజ్ఞప్తిని కోర్టులకు చేయలేదు. గడువు సుప్రీంకోర్టే నిర్ణయించినందున.. అదనపు గడువు కోసం కూడా ఆ కోర్టు దగ్గరే పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుందని న్యాయవర్గాలు చెబుతున్నాయి.అవినాష్‌రెడ్డి, భాస్కరరెడ్డి, శివశంకర్‌రెడ్డి రాజకీయ విభేదాలతో కక్ష పెంచుకుని వివేకా హత్యకు కుట్ర పన్నడం ప్రారంభించారని సీబీఐ తెలిపింది. 2017 ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులివెందుల డివిజన్ మినహా మిగిలిన ప్రాంతాల్లో గెలవడం వైసీపీ శ్రేణులకు ఆశ్చర్యం కలిగించిందని పేర్కొంది. గెలుస్తానన్న ధీమాతో వివేకా తన డివిజన్‌ను వదిలి ఇతర డివిజన్లపై దృష్టి సారించారని.. పులివెందుల వ్యవహారాలను అవినాష్‌రెడ్డి, భాస్కరరెడ్డి, శివశంకర్‌రెడ్డి పర్యవేక్షిస్తూ వివేకా ఓటమికి కారకులయ్యారని తెలిపింది. వెన్నుపోటు గురించి తెలుసుకున్న వివేకా ఆగ్రహం వ్యక్తం చేసి, గంగిరెడ్డిని పలుమార్లు తిట్టారని పేర్కొంది. ఎంపీ టికెట్ దక్కకుండా వివేకా ప్రయత్నించారని అవినాష్ కక్ష పెంచుకున్నారని.. దీంతో నేరచరిత్ర ఉన్న శివశంకర్‌రెడ్డి ద్వారా హత్యకు కుట్రపన్నినట్లు ప్రాసంగిక సాక్ష్యాలు వెల్లడిస్తున్నాయని అభియోగపత్రంలో సీబీఐ తెలిపింది.

## వైసీపీ వైపు రాయపాటి ఫ్యామిలీ చూపు

గుంటూరు, జూలై 15, పీలో ఎన్నికల హడావుడి ప్రారంభం కావడంతో పార్టీల్లో గోడ దూకుళ్లు కూడా మొదలయ్యాయి. టీడీపీ అధిష్టానంపై అసంతృప్తితో ఉన్న సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ రాయపాటి కుటుంబం వైసీపీలో చేరేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఏపీలో ఎన్నికలు దగ్గర పడుతుండటంతో అసంతృప్త నాయకులు ప్రత్యామ్నయాల వైపు దృష్టి సారిస్తున్నారు. మాజీ ఎంపీ రాయపాటి కుటుంబం నాలుగేళ్లుగా క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటోంది. 2019లో ఓటమి తర్వాత రాయపాటి సాంబశివరావు కూడా టీడీపీతో అంటిముట్టనట్టు వ్యవహరిస్తున్నారు.ఈ క్రమంలో సత్తెనపల్లి నియోజక వర్గంలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణను తెరపైకి తీసుకురావడం రుచించని రాయపాటి ఫ్యామిలీ వైసీపీ వైపు చూస్తోంది. తెలుగుదేశం పార్టీలో కన్నానుచేర్చుకోవడంపై రాయపాటి కినుక వహించారు. సత్తెనపల్లి నుంచి రాయపాటి రంగబాబు పోటీ చేయాలని భావించారు. రంగబాబు 2019లోనే సత్తెనపల్లి సీటు ఆశించిన టీడీపీ పట్టించుకోలేదు. రాయపాటి సాంబశివరావుతో నరసరావుపేట పార్లమెంటు స్థానానికి పోటీ చేయించారు. అక్కడ లావు శ్రీకృష్ణదేవరాయల చేతిలో ఓటమి పాలయ్యారు.ఎన్నికల్లో ఓటమి తర్వాత రాయపాటి తెలుగు దేశం పార్టీకి దూరం అయ్యారు. తాజాగా కన్నాను చేర్చుకోవడంపై అసంతృప్తి రెట్టింపైంది. పార్టీలోకి కొత్త నేతలు రాగానే సీనియర్లను పట్టించుకోలేదని అక్కసు పెరిగింది. కన్నాతో సుదీర్ఘ కాలంగా ఉన్న విబేదాలు, కోర్టువివాదాలను కొద్ది నెలల క్రితమే రాజీ ద్వారా పరిష్కరించుకున్నారు. పరువు నష్టం దావాలతో ఒరిగిదేమి ఉండదని గుర్తించడం, వయో భారం కూడా రాజీకి ఇరుపక్షాలు మొగ్గు చూపాయి. కోర్టు వివాదాలు పరిష్కారమైనా ఆధిపత్యం కోసం ప్రయత్నాలు మాత్రం ఆగలేదు. అదే సమయంలో బీజేపీ నుంచి కన్నా టీడీపీలో చేరడం, సత్తెనపల్లి బాధ్యతలు అప్పగించడం రాయపాటిని నిలువనీయకుండా చేసింది.దీంతో ప్రత్యామ్నయం వెదుక్కోవాలని భావించి వైసీపీ వైపు చూస్తున్నారు. అవసరమైతే సత్తెనపల్లిలో కన్నాపై పోటీ చేయడానికి రాయపాటి రంగబాబు సిద్ధమని అంటున్నారు. సత్తెనపల్లి ఇంచార్జిగా తమ కుటుంబాన్ని నియమించాలని రాయపాటి సాంబశివరావు పలుమార్లు కోరినా ఫలితం లేకపోవడంతో ఇప్పుడు వైసీపీలోకి వెళ్లాలనిభావిస్తున్నట్లు తెలుస్తోంది.నిజానికి పోలవరం కాంట్రాక్టు నుంచి రాయపాటి కుటుంబానికి చెందిన ట్రాన్స్‌ట్రాయ్ సంస్థను తప్పించినప్పటి నుంచి టీడీపీ అధినేతతో దూరం పెరిగింది. పోలవరం నిర్మాణ కాంట్రాక్టు దక్కించుకున్నా, పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో ట్రాన్స్‌ట్రాయ్‌ను తప్పించి నవయుగను చంద్రబాబు తెరపైకి తీసుకొచ్చారు.ఇది రాయపాటి కినుక వహించడానికి కారణమైందిమరోవైపు రాయపాటిని వైసీపీలోకి తీసుకురావడానికి మాజీ మంత్రి,రాయపాటి శిష్యుడు డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రయత్నాలు



చేస్తున్నారు. గురువు రుణం తీర్చుకోడానికి ఆయన కుటుంబానికి రాజకీయం పూర్వ వైభవం తీసుకొచ్చే ప్రయత్నాల్లో డొక్కా వైసీపీ అధిష్టానంతో సంప్రదింపులు చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది.మరోవైపు వైసీపీలోకి రాయపాటి రావడం వల్ల ఉపయోగం ఏముంటందనే చర్చ కూడా రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. సత్తెనపల్లిలో ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న అంబటిని తప్పించి రాయపాటి వర్గానికి అవకాశం ఎంతవరకు లభిస్తుందనే అనుమానాలు అందరిలో ఉన్నాయి.సామాజిక సమీకరణల కోణంలో రాయపాటి కుటుంబం రాకను వైసీపీ ఆహ్వానించినా వారిని మరోచోట సర్దుబాటు చేయడమో, ఎమ్మెల్సీ వంటి పదవిని కేటాయించడమో చేసే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికే సత్తెనపల్లిలో మాజీ ఎమ్మెల్సీ యర్రం వెంకటేశ్వర రెడ్డిని వైసీపీ పార్టీలో చేర్చుకుంది. రాయపాటి వంటి వారి రాక వల్ల కొత్తగా పార్టీకి ఒరిగే ప్రయోజనాలపై ఆ పార్టీ నేతల్లో సందేహాలు కూ?డా ఉన్నాయి. కమ్మ సామాజిక వర్గాన్ని ప్రభావితం చేయగలరని భావిస్తే వారిని పార్టీలోకి ఆహ్వానించవచ్చని చెబుతున్నారు.

## బోరునుంచి గ్యాస్ లీక్

### చెలరేగిన మంటలు

రాజోలు అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం శివకోడులోని ఆక్వా చెరువులో వద్ద బోరులోంచి గ్యాస్, అగ్నికీలలుఎగసిపడుతున్నాయి. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఓఎన్జిసి అగ్నిమాపక సిబ్బంది, ప్రభుత్వ అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగారు. గ్యాస్, అగ్నికీలలు గంట నుంచి ఉద్ధృతంగా ఎగిసిపడటంతో ఏ విధంగా అదుపులోకి తీసుకురావాలనేది సమాలోచనలు చేస్తున్నారు. చెరువులకు సుమారు 600 మీటర్లు దూరంలో డ్రైవెల్ ఉండటంతో అక్కడ ఉన్న పైప్ లైన్ నుండి లీకేజీ ఏర్పడి ఉంటుందని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## పంచకర్ల బాటలో మరికొంత మంది....

విశాఖపట్టణం, జూలై 14, విశాఖపట్టణం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో మరో కీలక నేత జంప్ జిలానీల లిస్ట్ లో ఉన్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఆయనపై పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నేరుగా నిఘా పెట్టారని అంటున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో అధికార పార్టీ నుంచి ఇతర పార్టీలోకి చేరేవారి సంఖ్య పెరుగుతోంది. ఇప్పటికే విశాఖ నుంచి జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు రాజీనామా చేశారు. ఆయన జనసేనలో చేరబోతున్నారు. మరికొంత మంది అధికార పక్షానికి చెందిన శాసన సభ్యులు భాహాటంగా తమ అసహనం... అసంతృప్తి ని వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి నేతలు పార్టీలో ఇంకెంత మంది ఉన్నారనే విషయం పై ఇప్పుడు చర్చ మెదలైంది. తాజాగా విశాఖపట్టణం వేదికగా మరో కీలక నేత కూడా పార్టీ నుండి సైడ్ అయిపోయారని అంటున్నారు. ఇప్పటికే ఆ నేత పార్టీ కార్యకలాపాలకు కాస్త దూరంగానే ఉంటున్నారనే టాక్ ఉంది. ముఖ్యమంత్రి, రాష్ట్ర స్దాయి నేతల కీలక సమావేశాలకు కూడా ఆయన హజరు నామ మాత్రంగానే ఉంటోంది. దీంతో పాటు పార్టీ కార్యక్రమాల నిర్వాహణ కు కూడ అంతగా ఇంట్రస్ట్ చూపించటం లేదని చెబుతున్నారు. దీంతో ఆయన పై పార్టీ పరంగా నిఘా పెరిగిందని చెబుతున్నారు. విషయం తెలిసిపోవడంతో ఆయన కూడా పార్టీతో టచ్ మి నాట్ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఆయన విశాఖపట్టణం కేంద్రంగా ఆయనకు ఉన్న పాత పరిచయాలన్నింటిని రీ లోడ్ చేసుకుంటున్నారని అంటున్నారు. ఇప్పుడు ఎన్నికల సీజన్ కావటంతో ఎవరికి వారు వ్యక్తిగత అంచనాలు, సర్వేలు పైనే ఎక్కువ కాన్సన్ ట్రేషన్ చేశారని చెబుతున్నారు. ఇతర పార్టీల తో ఉన్న పాత పరిచయాలు కారణంగా పార్టీ లో ఉన్న ప్రస్తుత పరిస్దితులు నేపద్యంలో ఆయన గోడ దూకేందుకు రెడీ గా ఉన్నారని అంటున్నారు. ఈ సమాచారం ఆ నోటా ఈ నోటా పార్టీ వర్గాలకు వరకు చేరింది. రెగ్యులర్ గా పార్టీ కేంద్ర కార్యాలయం నాయకులకు ఇచ్చే సమాచారం కూడ ఆయనకు ఇవ్వటం లేదనే టాక్ నడుస్తోంది..ఇప్పటికే ఇలాంటి కొందరు నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో పార్టీకి గట్టి ఝలక్ ఇచ్చారు. దీంతో అప్పటి నుండి పార్టీని వీడే అవకాశం ఉన్న నేతల పై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం నజర్ పెట్టింది. అలాంటి వారి జాబితాలో విశాఖపట్టణం కు చెందిన కీలక నేత ఉన్నారని బయటకు వచ్చిందని అంటున్నారు. ఉత్తరాంధ్రలో బలమయిన సామాజిక వర్గ నేత కావటంతో ఆయన జనసేన వైపుకు ఎక్కువగా చూస్తున్నారని అనుమానాలు ఉన్నాయి. దీంతో పార్టీ నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఇప్పుడు చర్చకు దారితీస్తోంది.

# ఒకప్పుడు జట్టులో చోటే దిక్కు లేదు.. ఇప్పుడు ఏకంగా టీమిండియా కెప్టెన్‌గా!



చైనా వేదికగా జరగనున్న ఆసియా క్రీడలు 2023లో భారత క్రికెట్ జట్లు తొలిసారి పాల్గొనబోతున్నాయి. ఈ క్రమంలో ఆసియా క్రీడల్లో పాల్గొనే భారత మహిళల, పురుషుల జట్లను బీసీసీఐ శుక్రవారం ప్రకటించింది.ఈ ఆసియాగేమ్స్‌లో భారత పురుషుల జట్టుకు వెటరన్ ఓపెనర్ శిఖర్ ధావన్‌ను సారథిగా ఎంపిక చేస్తారని అంతా భావించారు.కానీ అజిత్ అగర్కార్ నేతృత్వంలోని సెలక్షన్ క?మిటీ మాత్రం అనూహ్యంగా యువ ఓపెనర్ రుత్‌రాజ్ గైక్వాడ్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేసింది. దావన్‌కు కనీసం జట్టులో కూడా చోటు దక్కలేదు. ఐపీఎల్‌లో అదరగొట్టిన యువ ఆటగాళ్లకు జట్టులో చోటు కల్పించారు.ఆగస్టు 31 నుంచి ఆసియాకప్ జరగనుండడంతో భారత ద్వితీయ శ్రేణి జట్టును బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఎంపిక చేసింది. ఈ జట్టులో ఐపీఎల్ హీరో రింకూ సింగ్‌తో పాటు తిలక్ వర్మ, యశస్వీ జైశ్వాల్, ప్రభుసిమ్రాన్‌కు చోటు దక్కింది. వీరితోపాటు ఆల్‌రౌండర్ శివమ్ దుబే రీ ఎంట్రీ ఇవ్వనున్నాడు.ఒకప్పుడు జట్టులో చోటుకే దిక్కులేదు..ఇక ఆసియాకప్‌లో పాల్గొనే జట్టుకు రుత్‌రాజ్ గైక్వాడ్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేయడం అందరిని ఆశ్చర్యపరిచింది. ధావన్ వంటి అనుభవం ఉన్న ఆటగాడని కాదని గైక్వాడ్‌ను సారథిగా ఎంపిక చేయడాన్ని పలువురు తప్పుబడుతున్నారు. అయితే దేశవాళీ టోర్నీల్లో మాత్రం మహారాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా రుత్‌రాజ్ వ్యవహరిస్తున్నాడు.దేశవాళీ క్రికెట్‌లో కెప్టెన్‌గా రుత్‌రాజ్ విజయవంతం కావడంతో.. భారత జట్టు పగ్గాలను అప్పగించినట్లు బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. అయితే రుత్‌రాజ్ కెప్టెన్‌గా ఎంపికైనప్పటికి.. భారత్ సీనియర్ జట్టు తరపున ఆడిన అనుభవం మాత్రం పెద్దగా లేదు. అతడు ఇప్పటి వరకు టీమిండియా తరపున 9 టీ20లు, కేవలం ఒక్క వన్డే మాత్రం ఆడాడు.9 టీ20ల్లో 16.88 సగటుతో 135 పరుగులు చేయగా.. ఏకైక వన్డేలో 19 పరుగులు రుత్‌రాజ్ సాధించాడు. రుత్‌రాజ్ చివరగా టీమిండియా తరపున గతేడాది జూన్‌లో ఆడాడు. అప్పటినుంచి భారత జట్టుకు దూరంగా ఉన్నాడు. అయితే ఐపీఎల్-2023లో రుత్‌రాజ్ అదరగొట్టడంతో విండీస్ టూర్‌కు సెలక్టర్లు మళ్లీ పిలుపునిచ్చారు.విండీస్‌తో టెస్టు, వన్డే సిరీస్‌లకు రుత్‌రాజ్‌కు భారత జట్టులో చోటు దక్కింది. కానీ విండీస్‌తో తొలి టెస్టుకు మాత్రం తుది జట్టులో అతడికి చోటు దక్కలేదు. అయితే ఒకప్పుడు జట్టులో చోటు కోసం అతృతగా ఎదురుచూసిన రుత్‌రాజ్.. ఇప్పుడు ఏకంగా భారత జట్టును నడిపించే స్థాయికి చేరుకోవడం విశేషం. ఈ ఏడాది ఆసియా గేమ్స్ ఆక్టో 23 నుంచి అక్టోబర్ 8 వరకు జరుగుతాయి.

# అతడొక అద్భుతం.. కొంచెం కూడా భయపడలేదు! ఏదో వందో టెస్టు ఆడుతున్నట్లు: రోహిత్ శర్మ



ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ 2023-25లో టీమిండియా బోణీ కొట్టింది. డబ్ల్యూటీసీ కొత్త సైకిల్‌లో భాగంగా వెస్టిండీస్‌తో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భారత జట్టు తలపడతున్న సంగతి తెలిసిందే.ఈ క్రమంలో డొమినికా వేదికగా విండీస్‌తో జరిగిన తొలి టెస్టులో ఇన్నింగ్స్ 141 పరుగుల తేడాతో టీమిండియా ఘన విజయం సాధించింది.ఈ మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబరిచిన రోహిత్ సేన.. అతిథ్య విండీస్‌ను చిత్తు చేసింది. 312/2 ఓవర్ నైట్ స్కోరుతో మూడో రోజు ఆటను మె?దలెపెట్టిన భారత్.. 425/5 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. దీంతో భారత్‌కు తొలి ఇన్నింగ్స్‌లో 271 పరుగుల అధిక్యం లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ మొదలు పెట్టిన కరీబియన్ జట్టు.. అశ్విన్ మాయాజాలంతో 130 పరుగులకే కుప్పకూలింది.దీంతో భారత్‌కు ఇన్నింగ్స్ 141 పరుగుల భారీ విజయం దక్కింది. ఇక రెండో ఇన్నింగ్స్‌లో అశ్విన్ ఏకంగా ఏడు వికెట్లు పడగొట్టి విండీస్ పతనాన్ని శాసించాడు. ఓవరాల్‌గా ఈ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లు కలిపి అశ్విన్ 12 వికెట్లు పడగొట్టాడు. ఇక ఈ అద్భుత విజయంపై మ్యాచ్ అనంతరం భారత కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు.అరంగేట్ర టెస్టులోనే సెంచరీతో చెలరేగిన యువ ఓపెనర్ యశస్వీ జైశ్వాల్‌పై రోహిత్ శర్మ ప్రశంసల వర్షం కురిపించాడు. జైశ్వాల్ తన తొలి టెస్టులో 171 పరుగులతో మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. రోహిత్ శర్మతో కలిసి తొలి వికెట్‌కు 229 పరుగుల భారీ బాగస్వామ్యాన్ని నెలకొల్పాడు."తొలి మ్యాచ్‌లో విజయం సాధించడం చాలా సంతోషంగా ఉంది. ఈ మ్యాచ్‌లో మేము ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబరిచాం. ముఖ్యంగా బౌలర్లకు క్రెడిట్ ఇవ్వాలి. ఎందుకంటే వారు బంతితో అద్భుతంగా రాణించారు. తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 150 పరుగులకే అతిథ్య జట్టును కట్టడి చేశారు. ఇటువంటి పిచ్‌పై కేవలం ఒక్కసారి మాత్రమే బ్యాటింగ్ చేయాలని మేము ముందే నిర్ణయించుకున్నాం.అందుకే 400 పరుగుల మార్క్‌ను దాటగానే ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేశాం. ఆ తర్వాత మా బౌలర్లు వారు పనిని పూర్తి చేశారు. అశ్విన్, జడేజా మ్యాచ్‌ను తిప్పేశారు. గతంలోనూ ఈ ద్వయం మాకు చాలా విజయాలు అందించారు. ముఖ్యంగా అశ్విన్ అయితే తన క్లాస్‌ను మరోసారి చూపించాడు. ఇక యువ సంచలనం జైశ్వాల్ గురించి ఎంతచెప్పుకున్న తక్కువే.అతడు ఎంటో మనం గతంలోనే చూశాం. కానీ దేశం కోసం ఈ తరహా ఇన్నింగ్స్ ఆడటం గర్వించదగ్గ విషయం. అతడు తన తొలి మ్యాచ్ ఆడుతున్నట్లు లేదు, ఏదో వందో మ్యాచ్ ఆడుతున్నట్లు బ్యాటింగ్ చేశాడు. కొంచెం కూడా అతడిలో భయం కనిపించలేదు. అతడి నిబద్ధతకు నేను ఫిదా అయిపోయాను" అని పోస్ట్ మ్యాచ్ ప్రేజెంటేషన్‌లో రోహిత్ పేర్కొన్నాడు. కాగా ఈ మ్యాచ్‌లో రోహిత్ (103) కూడా సెంచరీ సాధించాడు.

# కొడుకు సెంచరీ కొట్టాడని.. కాంవడ్ యాత్రలో యశస్వి తండ్రి



వారణాసి: అరంగేట్రం చేసిన తొలి టెస్టులోనే శతకం బాది సరికొత్త చరిత్ర సృష్టించిన యువ క్రికెటర్ యశస్వి జైస్వాల్ పై ప్రశంసల వర్షం కురుస్తోంది.కుమారుడు సాధించిన ఈ ఘనతకు గర్వపడిన అతడి తండ్రి భూపేంద్ర జైస్వాల్.. యశస్వి సెంచరీ చేసిన రోజే కాంవడ్ యాత్ర చేపట్టారు. భుజాన గంగాజలాన్ని మోసుకుని.. భదోహిశ్రీతీ తమ నివాసం నుంచి ఝార్ఖండ్‌లోని దేవ్‌గఢ్‌కు కాలినడకన బయల్దేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "యశస్వి కి టెస్టు క్యాప్ దక్కడం, కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేసే అవకాశం రావడం ఆనందంగా ఉంది. యశస్వి సాధించిన ఘనతకు నా కుటుంబం, మా భదోహి జిల్లా మొత్తం గర్వపడుతున్నాం. యశస్వి మరిన్ని శతకాలు సాధించాలి. అందుకే ఈ యాత్ర చేపట్టా. నా కుమారుడిని ఇలాగే ఆశీర్వదించాలని ఆ వైద్యనాథుడికి జలాభిషేకం చేసి వేడుకుంటా" అని ఆనందంతో ఉప్పొంగిపోయారు.వెస్టిండీస్‌తో జరిగిన టెస్టు మ్యాచ్ (ఎఔఆ లబ చిఎ ఈతితీబబి బివబబి)లో అరంగేట్రం చేసిన యశస్వి.. తొలి టెస్టులో 171 పరుగులు చేశాడు. అలా అరంగేట్ర టెస్టులోనే విదేశీ పిచ్‌పై 150+ రన్స్ చేసిన తొలి భారతీయ క్రికెటర్‌గా అవతరించాడు. ఈ సందర్భంగా యశస్వి మాట్లాడుతూ కాస్త ఉద్వేగానికి గుయ్యాడు. "ఇది సుదీర్ఘ ప్రయాణం. ఇందులో నాకు అండగా ఉన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ఈ ఘనతను నా తల్లిదండ్రులకు అంకితం చేస్తున్నా. నాకోసం వారెంతో చేశారు" అని చెప్పాడు.

# పీవీ సింధు ఓటమి.. సెమీస్‌కు చేరిన లక్ష్యసేన్



భారత స్టార్ షెట్లర్ లక్ష్యసేన్ తన జోరును కొనసాగిస్తున్నాడు. ఇటీవలే కెనడా ఓపెన్‌ను గెలిచి దూకుడు మీదున్న లక్ష్యసేన్ మరో టైటిల్ గెలిచేందుకు రెండు అడుగుల దూరంలో నిలిచాడు.యూఎస్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భాగంగా లక్ష్యసేన్ సెమీస్‌లో అడుగుపెట్టాడు. శనివారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో మన దేశానికే చెందిన శంకర్ ముత్తుస్వామిపై 21-10, 21-17తో వరుస గేముల్లో గెలిచిన లక్ష్యసేన్ సెమీస్‌కు చేరుకున్నాడు.మరోవైపు తెలుగు తేజం పీవీ సింధు మాత్రం క్వార్టర్స్‌లోనే తన పోరాటాన్ని ముగించింది. క్వార్టర్ ఫైనల్లో చైనాకు చెందిన గావో ఫాంగ్ జీ చేతిలో 22-20, 21-13తో సింధు ఓటమి పాలయ్యింది. ప్రపంచ 36వ ర్యాంకర్ అయిన గావో ఫాంగ్ జీ తొలి గేమ్‌ను గెలవడానికి కష్టపడినప్పటికి.. రెండో గేమ్‌ను మాత్రం సులువుగానే నెగ్గింది.

# మీ గొయ్యిని మీరే తవ్వుకున్నట్లు అవుతుంది.. ఇకనైనా! ఎంత పెద్ద తప్పు చేశారో..



వెస్టిండీస్‌తో తొలి టెస్టులో టీమిండియా ఏకపక్ష విజయం సాధించింది. ఆతిథ్య జట్టును ఇన్నింగ్స్ 141 పరుగుల తేడాతో మట్టికరిపించింది.దీంతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో పర్యాటక భారత జట్టు 1-0తో ముందంజ వేసింది. ఇక ఈ విజయంలో టీమిండియా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌ది కీలక పాత్ర అనడంలో సందేహం లేదు.డొమినికా పిచ్‌పై ఆకాశమే హద్దుగా చెలరేగిన అశ్విన్ విండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 5, రెండో ఇన్నింగ్స్‌లో ఏకంగా 7 వికెట్లు పడగొట్టాడు. మొత్తంగా 12 వికెట్లతో సత్తా చాటిపలు రికార్డులుసృష్టించాడు. ఇక మరో స్పిన్నర్ రవీంద్ర జడేజా సైతం 5 వికెట్లతో రాణించాడు.వీరిద్దరి ధాటికి 150 పరుగులకే తొలి ఇన్నింగ్స్ ముగించిన వెస్టిండీస్... రెండో ఇన్నింగ్స్‌లో 130 పరుగులకే చాపచుట్టేసి ఘోర పరాభవం మూటగట్టుకుంది. ఈ నేపథ్యంలో మ్యాచ్ ఫలితాన్ని విశ్లేషిస్తూ టీమిండియా మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.రెండో టెస్టుకు కూడా విండీస్ ఇలాంటి టర్నింగ్ పిచ్‌ను తయారు చేయిస్తే తమ గొయ్యి తామే తవ్వుకున్నట్లు అవుతుందని పేర్కొన్నాడు. "పోర్ట్ ఆఫ్ స్పెయిన్ మ్యాచ్‌లో వెస్టిండీస్ పిచ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. కాస్త డిఫరెంట్‌గా ట్రై చేయాలి.డొమినికా మాదిరి పిచ్‌ను తయారు చేయించుకుంటే మాత్రం మీ గొయ్యిని మీరే తవ్వుకున్నట్లు అవుతుంది. స్పిన్‌కు అనుకూలించే పిచ్‌పై మీకు టీమిండియాను ఓడించే అవకాశమే ఉండదు" అని ఈ మాజీ ఓపెనర్ వెస్టిండీస్ క్రికెట్ బోర్డును ఉద్దేశించి కీలక సూచన చేశాడు.అదే విధంగా.. విండీస్ బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించిన అశ్విన్‌పై ఆకాశ్ చోప్రా ప్రశంసలు కురిపించాడు. వైవిధ్యమైన బౌలింగ్‌తో అదరగొడుతున్నాడని కొనియాడాడు. వెస్టిండీస్‌తో తొలి టెస్టులో లెఫ్టాండర్ అలిక్ అథనాజ్‌ను అవుట్ చేసిన తీరు అద్భుతమని ప్రశంసించాడు.తన స్పిన్ మాయాజాలంతో విండీస్ చేసిన తప్పేంటో వారికి మరోసారి గుర్తుచేశాడని ఆకాశ్ చోప్రా అశూను ఆకాశానికెత్తాడు. కాగా టీమిండియా- వెస్టిండీస్ మధ్య జూలై 20 నుంచి రెండో టెస్టు ఆరంభం కానుంది.

# చరిత్ర సృష్టించిన అశ్విన్.. ప్రపంచంలోనే తొలి స్పిన్నర్‌గా!



వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో టీమిండియా వెటరన్ రవిచంద్రన్ అశ్విన్ తన స్పిన్ మయాజాలాన్ని ప్రదర్శించాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ విండీస్ బ్యాటర్లకు అశ్విన్ చుక్కలు చూపించాడు.తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీసిన రవిచంద్రన్ అశ్విన్, రెండో ఇన్నింగ్స్‌లో 7 వికెట్లు పడగొట్టాడు. ఓవరాల్‌గా రెండు ఇన్నింగ్స్‌లు అశూ 12 వికెట్లు పడగొట్టాడు. తద్వారా పలు అరుదైన రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు.అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు పడగొట్టిన రెండో భారత బౌలర్‌గా అశ్విన్ నిలిచాడు. ఇప్పటివరకు 271 మ్యాచ్‌లు అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన అశ్విన్.. 709 వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలో భారత దిగ్గజ స్పిన్నర్ హర్భజన్ సింగ్(707)ను అశ్విన్ అధిగమించాడు. అశ్విన్ కెరీర్‌లో 27 ఫోర్ వికెట్, 34 ఫైవ్ వికెట్, ఎనిమిది 10 వికెట్ల హాల్స్ ఉన్నాయి. ఈ జాబితాలో అనిల్ కుంబ్లే 953 వికెట్లతో టాప్‌లో ఉన్నాడు. వెస్టిండీస్‌పై ఒకే టెస్టులో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా అశ్విన్ నిలిచాడు. అదే విధంగా విండీస్‌పై ఒకే టెస్టులో అత్యుత్తమ గణంకాలు నమోదు చేసిన తొలి స్పిన్నర్‌గా అశ్విన్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఇంతకుముందు ఈ రికార్డు పాకిస్తాన్ మాజీ స్పిన్నర్ సయిద్ అజ్మల్ పేరిట ఉండేది. 2011లో జరిగిన ఓ టెస్టులో అజ్మల్ 11 వికెట్లు సాధించాడు. తాజా మ్యాచ్‌తో అజ్మల్ రికార్డును అశ్విన్ బ్రేక్ చేశాడు.విజయం సాధించిన సందర్భాల్లో అత్యధిక ఫైవ్ వికెట్ల హాల్స్ నమోదు చేసిన దివంగత ఆసీస్ స్పిన్నర్ షేర్ వార్న్ రికార్డును అశ్విన్ సమం చేశాడు. వీరిద్దరూ 28 సార్లు ఫైవ్ వికెట్ల హాల్స్ సాధించారు.టెస్టుల్లో అత్యధిక సార్లు ఐదు వికెట్ల ఘనత సాధించిన ఐదో బౌలర్‌గా అశ్విన్(34 సార్లు) నిలిచాడు . శ్రీలంక తరుపున 34 సార్లు ఫైవ్ వికెట్ల హాల్ సాధించిన రంగనా హేరాత్ రికార్డును సమం చేసిన అశ్విన్.. అనిల్ కుంబ్లే (35 సార్లు) తర్వాతి స్థానంలో నిలిచాడు.

# విరాట్ కోహ్లి అరుదైన ఫీట్.. దెబ్బకు ద్రవిడ్ రికార్డు బద్దలు!

డొమినికా వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి హాఫ్ సెంచరీతో రాణించాడు. 182 బంతుల్లో 76 పరుగులు చేసిన కోహ్లి..తన 29వ టెస్టు సెంచరీ చేసే అవకాశాన్ని కోల్పోయాడు. ఇక ఈ మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో చెలరేగిన విరాట్.. పలు అరుదైన రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. అవి ఏంటో ఓసారి పరిశీలిద్దాం.విరాట్ కోహ్లి టెస్టు కెరీర్‌లో ఇది మూడో స్లోయెస్ట్ హాఫ్ సెంచరీ. 2012 నాగ్‌పూర్ టెస్టులో 171 బంతుల్లో అర్ధ శతకం సాధించిన కోహ్లి.. 2022లో దక్షిణాఫ్రికాపై 59 బంతుల్లో హాఫ్ సెంచరీ చేశాడు. అనంతరం విండీస్‌తో జరిగిన తాజా మ్యాచ్‌లో 147 బంతుల్లో హాఫ్ సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు.విదేశాల్లో అత్యధిక సార్లు ఫిఫ్టి ప్లస్ పరుగులు సాధించిన రెండో భారత ఆటగాడిగా విరాట్ రికార్డులకెక్కాడు. విరాట్ ఇప్పటివరకు మూడు ఫార్మాట్‌లు కలిపి 88 సార్లు 50 పైగా పరుగులు సాధించాడు. అంతకుముందు ఈ రికార్డు టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్(87)పేరిట ఉండేది. తాజా మ్యాచ్‌తో ద్రవిడ్‌ను కోహ్లి అధిగిమించాడు. ఈ జాబితాలో భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్(96) అగ్రస్థానంలో ఉన్నాడు. టెస్టుల్లో విదేశాల్లో విరాట్ కోహ్లీకి ఇది 31వ ఫిఫ్టి ప్లస్ స్కోరు కావడం గమనార్హం.ఇక టీమిండియా తరుపున టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన ఐదో బ్యాటర్‌గా విరాట్ కోహ్లి నిలిచాడు. ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ 15,921 పరుగులతో టాప్‌లో ఉండగా.. రాహుల్ ద్రావిడ్ (13,265), సునీల్ గవాస్కర్ (10,112), వీవీఎస్ లక్ష్మణ్ (8781), కోహ్లి(8555) తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

# రోజుకు 5 నుండి 7 బాదాంలు తింటే చాలు, డయాబెటిస్, హార్ట్ సమస్యలు అదుపులో ఉంటాయి, కొలెస్ట్రాల్ తగ్గుతుంది.



కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటే, గుండెపోటు వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది, కానీ దిగజారుతున్న జీవనశైలి కారణంగా, చాలా మంది వ్యక్తుల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంది, ఇది గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. అయితే, కొన్ని విషయాలను దృష్టిలో ఉంచుకోవడం ద్వారా కొలెస్ట్రాల్‌ను నియంత్రించవచ్చు. కొలెస్ట్రాల్ నియంత్రణకు రోజు వారి వ్యాయామంతో పాటు ఆహారం కూడా ముఖ్యం. రెగ్యులర్ ఆహారాలతో పాటు డ్రై ఫ్రూట్స్ ను కూడా చేర్చుకోవాలి.డ్రై ఫ్రూట్స్ అంటే అందరికీ ఇష్టమే. డ్రై ఫ్రూట్స్ లో జీడిపప్పు, పిస్తా, బాదం, ఎండు ద్రాక్ష, అంజీర, ఖర్జూరం వంటి డ్రై ఫ్రూట్స్ తింటే రుచిగానూ, ఆరోగ్యానికి మంచిది. ప్రతి డ్రై ఫ్రూట్‌కి దాని స్వంత ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అయితే బాదం అనేది చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ ఇష్టపడే డ్రై ఫ్రూట్. దీన్ని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందుతారు. వీటిని చిన్న పిల్లల నుండి పెద్దల వరకూ ఎవరైనా తినవచ్చు. అయితే కొలెస్ట్రాల్ తగ్గించుకోవడనికి బాదం బాగా ఉపయోగపడతాయి.బాదంలో ఉండే న్యూట్రీషియన్ వాల్యూస్బాదంలో శరీరానికి మేలు చేసే అన్ని పోషకాలు ఉంటాయి. బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు మరియు ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. బాదంలో ఫైబర్, ప్రోటీన్, కొవ్వు, విటమిన్ ఇ, మాంగనీస్, మెగ్నీషియం ఉంటాయి.ఇది ప్రోటీన్, ఐరన్, రాగి, భాస్వరం మరియు విటమిన్ ః2కు ఇది మంచి మూలం. ఢిల్లీలోని ఎయిమ్స్‌లోని న్యూరాలజిస్ట్ డాక్టర్ ప్రియాంక షెరావత్ బాదం తినడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి చెప్పారు.బాదాంను వివిధ రకాలుగా వినియోగించవచ్చుబాదంపప్పును అనేక రకాలుగా తినవచ్చు, బాదంపప్పును పచ్చిగా, కాల్చి, నానబెట్టి లేదా తీపి లేదా రుచికరమైన వంటలలో కలుపుతారు. అయితే, బాదం పౌడర్, బాదం నూనె, బాదం వెన్న మరియు బాదం పాలు కూడా అందుబాటులో ఉన్నాయి.మొత్తం మీద, మీరు బాదంపప్పును ఏ విధంగా తింటే అది మీకు మేలు చేస్తుంది.యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయిబాదంపప్పులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. యాంటీఆక్సిడెంట్లు రక్తంలో ఆక్సీకరణ ఒత్తిడికి వ్యతిరేకంగా రక్షించడంలో సహాయపడతాయి, ఇది మీ కణాలలోని అణువులను దెబ్బతీస్తుంది మరియు వాపు, వృద్ధాప్యం మరియు క్యాన్సర్ వంటి వ్యాధులకు దారితీస్తుంది.రోజుకు 5-7 బాదాంలను చేర్చుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుందిమధుమేహ వ్యాధిగ్రస్తులకు బాదం చాలా మేలు చేస్తుంది. దీనితో పాటు, ప్రీ-డయాబెటిక్ దశలోనే రక్తంలో చక్కెరను మెరుగుపరచడం ద్వారా డయాబెటిస్‌ను నివారించవచ్చు. బాదంలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి కానీ ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు మరియు ఫైబర్ అధికంగా ఉంటాయి. అందుకే డయాబెటిక్ రోగులకు బాదం మంచి ఎంపిక. ముఖ్యంగా, ఇందులో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది మరియు ఈ పోషకం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. అంతే కాదు, ఈ పదార్థం ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తుంది.రక్తపోటును నియంత్రిస్తుందిబాదంలో మంచి మొత్తంలో మెగ్నీషియం ఉంటుంది, ఇది రక్తపోటు స్థాయిలను తగ్గించడంలో సహాయపడే పోషకం. అధిక రక్తపోటు గుండెపోటు, స్ట్రోక్ మరియు మూత్రపిండాల వైఫల్యానికి దారితీస్తుంది. మెగ్నీషియం లోపాన్ని సరిదిద్దడం వల్ల రక్తపోటు గణనీయంగా తగ్గుతుందని నిపుణులు అంటున్నారు.కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుందిరక్తంలో చెడు కొలెస్ట్రాల్ గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. బాదంపప్పును క్రమం తప్పకుండా తినడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. అంటే ఈ డ్రై ఫ్రూట్ తీసుకోవడం ద్వారా మీ గుండెను సురక్షితంగా ఉంచుకోవచ్చు. బాదం రక్తంలో ఎల్‌డిఎల్‌ను సమర్థవంతంగా తగ్గిస్తుంది. రక్తంలో కొలెస్ట్రాల్ అధికంగా ఉంటే గుండెపోటు మరియు స్ట్రోక్‌లకు దారి తీస్తుంది.బరువు కూడా తగ్గిస్తుందిబాదంలో ప్రోటీన్ మరియు ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి, ఇవి చాలా కాలం పాటు కడుపు నిండుగా ఉంచుతాయి మరియు ఇతర అనారోగ్యకరమైన ఆహారాన్ని తినకుండా నిరోధిస్తాయి. అలాగే బాదం పప్పులను తినడం వల్ల జీవక్రియలు వేగవంతం అవుతాయి మరియు శరీరంలోని కొవ్వు వేగంగా కరిగిపోతుంది. బాదంపప్పులో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది .విటమిన్-ఇ గుండె జబ్బులు, క్యాన్సర్ మరియు అల్జీమర్స్ తగ్గిస్తుందివిటమిన్-ఇ కొవ్వులో కరిగే యాంటీఆక్సిడెంట్లకు చెందినది. ఈ యాంటీఆక్సిడెంట్లు మీ శరీరంలోని కణ త్వచాలలో నిర్మించబడతాయి మరియు ఆక్సీకరణ ఒత్తిడి నుండి కణాలను రక్షిస్తాయి. కేవలం ఒక ఔన్స్ బాదంపప్పు మీ రోజువారీ విటమిన్ ఇలో 37% అందిస్తుంది.విటమిన్-ఇ తీసుకోవడం గుండె జబ్బులు, క్యాన్సర్ మరియు అల్జీమర్స్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని గుర్తుంచుకోండి.

# ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందాలన్నా, మీ ఆయుష్షు పెరగాలన్నా వీటిని రాత్రి నానబెట్టి, ఉదయం తినండి..



ప్రతి ఒక్కరికీ రోజులో ఆహారం ఎంత ముఖ్యమో ప్రతి ఒక్కరికీ తెలిసిన విషయమే. అయితే మనం చేసే చిన్ని చిన్న మార్పులు మీ మొత్తం ఆరోగ్యంలో పెద్ద మార్పులను కలిగిస్తాయి. రోజును హెల్తీగా ప్రారంభించడానికి సరైన పోషకాహారం చాలా ముఖ్యం. మంచి ఆహారం తీసుకోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరిగి దీర్ఘకాలం ఆరోగ్యంగా ఉంచుతుంది. ఉదయం బ్రేక్ ఫాస్ట్ తినకుంటే అది కొన్ని తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఉదాహరణకు, ఐరన్, ఫోలేట్ మరియు విటమిన్లు ః12 మరియు విటమిన్ ం లేకపోవడం రక్తహీనతకు దారితీస్తుంది. విటమిన్ డి లోపం రక్తంలో కాల్షియం స్థాయిలు తగ్గుతాయి. కళ్ళకు సంబంధించి రికెట్స్ వ్యాధి మరియు బలహీనమైన ఎముకలకు దారితీస్తుంది.మన రెగ్యులర్ డైట్ లో డ్రై ఫ్రూట్స్ చేర్చడం ఆరోగ్యానికి చాలా మంచిది. బాదం, జీడిపప్పు, పిస్తా, వాల్‌నట్ మరియు వేరుశెనగ వంటి గింజలు బి-విటమిన్‌లు, ఫోలేట్ మరియు విటమిన్ ఇ, ప్రోటీన్లకు మంచి మూలాధారాలు. ఇవి హెల్తీ ఫుడ్ లిస్ట్ లో టాప్ లో ఉన్నాయి. చూడటానికి చిన్నవే అయినా వీటిని రోజూ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.అయితే వీటిని ఎలా తింటే మొత్తం ఆరోగ్య ప్రయోజనాలు పొందుతాం అనే విషయం చాలా మందికి తెలియదు.ఎండు ఫలాలను నీటిలో నానబెట్టడం వల్ల శరీరానికి అసరం అయ్యే పోషకాలు పూర్తిగా పొందుతారని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. డ్రైఫ్రూట్స్ ను రాత్రి నీళ్ళలో నానబెట్టడం వల్ల అజీర్ణానికి కారణమయ్యే ఫైటిక్ యాసిడ్‌ను తొలగించబడుతుంది. దాంతో జీర్ణశక్తి మెరుగ్గా ఉంటుంది, ఇంకా వాటి రుచి పెరుగుతుంది , తినడానికి సాఫ్ట్ గా ఉంటాయి. ఇక ఆరోగ్య పరంగా రాత్రిపూట నానబెట్టిన గింజలను సూక్ష్మపోషకాల లోపం మరియు దీర్ఘకాలిక లేదా పునరావృతమయ్యే ఆరోగ్య సమస్యలను నయం చేయడంలో సహాయపడుతుంది.బాదం:మహిళల్లో పిసిఓఎస్, మొటిమల సమస్య తరచూ బాధిస్తుంది. ఈ సమస్యను తొలగించడానికి బాదం బాగా ఉపయోగపడుతుంది. రోజుకి 5-7 బాదంపప్పులను రాత్రంతా నానబెట్టి, ఉదయాన్నే దాని పొట్టు తీసివేసి ప్రతిరోజూ తినాలి.ఎండు ద్రాక్ష: ఋతు నొప్పి మరియు సక్రమంగా లేని పీరియడ్స్ కోసం, రాత్రిపూట 6-8 ఎండుద్రాక్ష మరియు 2 కుంకుమపువ్వు నానబెట్టి మరుసటి రోజు ఉదయం తినండి.నల్ల ద్రాక్ష జుట్టు రాలడం నివారించడానికి , జుట్టును ఆరోగ్యంగా మరియు రోగనిరోధక సంబంధిత సమస్యల కోసం, నల్ల ద్రాక్షను రాత్రంతా నానబెట్టి మరుసటి రోజు ఉదయం తినండి. ఇది మీకు అనేక అపారమైన ప్రయోజనాలను అందిస్తుంది.ఎండు ఖర్జూరం:ఎండు ఖర్జూరం పోషకాల నిధి. ఇది శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. రాత్రిపూట నీటిలో నానబెట్టిన అదే పొడి ఖర్జూరాలను తినడం వల్ల శరీరంలో ఐరన్ పరిమాణం పెరుగుతుంది మరియు మీ జీర్ణవ్యవస్థను బలంగా ఉంచుతుంది. ఇందులో నానబెట్టిన ఎండు ఖర్జూరాలను ఉదయాన్నే ఖాళీ కడుపుతో తినడం వల్ల బరువు తగ్గుతారు.వాల్‌నట్‌లు వాల్ నట్స్ చూడటానికి బ్రెయిన్ టైప్ లోనే ఉంటుంది. అందుకే ఇవి మెదడు ఆరోగ్యాన్ని ప్రోత్సహించి, శక్తి, జ్ఞాపకశక్తి మరియు ఏకాగ్రత పెంచుతుంది. అందుకు మీరు చేయాల్సింది. రెండు వాల్ నట్స్ ను రాత్రంతా నీళ్ళలో నానబెట్టి, ఉదయం నిద్రలేచిన వెంటనే ఖాళీ కడుపుతో తినాలిపెసెలుఆరోగ్యకరమైన చర్మం, జుట్టు మరియు కండరాల ఆరోగ్య కోసం పెసెలు బాగా పనిచేస్తాయి. కాబట్టి రాత్రి నీళ్ళలో రెండు స్పూన్ల పెసలు నానబెట్టి ఉదయాన్నే తినండి.అంజూర నిత్యం ఎదుర్కొనే సమస్యల్లో మలబద్ధకం ఒకటి. దీన్ని నుండి ఉపశమనం పొందడానికి 2 అంజూరాలను రాత్రి నీళ్ళలో నాబెట్టి ఉదయం పరగడుపున తింటే మీ పేగు ఆరోగ్యానికి అద్భుతాలు చేస్తాయి. ముఖ్యంగా గర్భిణులు, వృద్ధులకు మలబద్ధకం నుంచి ఉపశమనం పొందేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు.డ్రై ఫ్రూట్స్ ఎలా నానబెట్టి తీసుకోవాలి?ముందుగా మీకు కావల్సినన్ని డ్రై ఫ్రూట్స్ తీసుకోవాలి.వాటిని ఒక బౌల్లోని నీటిలో వేసి బాగా కడగాలితర్వాత మరో బౌల్లో శుభ్రమైన త్రాగునీటిలో వేసి రాత్రంతా నానబెట్టాలి.ఉదయాన్నే నిద్రలేచిన వెంటనే నీరు వడగట్టి, గింజలు తినాలి. తర్వాత ఆ నీటిని కూడా తాగాలి,వాల్‌నట్‌లు/అత్తి పండ్లను నేరుగా తినవచ్చు లేదా నీటిలో నానబెట్టి తినొచ్చు.సముద్రపు పాచి 6-8 గంటలు మొలకెత్తడానికి అనుమతించండి (ఒక జల్లెడ లేదా గుడ్డతో కప్పండి). ఆవిరిలో ఉడికించి సలాడ్‌తో తింటారు.

# పొరపాటున కూడా గుడ్డుతో పాటు ఈ ఆహారాలు తినకండి! శరీరంలో అవయవాలు దెబ్బతింటాయి



అయితే, ఈ కలయిక మిమ్మల్ని మందగిస్తుంది. గుడ్లు మరియు పంది మాంసంలో వరుసగా ప్రోటీన్లు మరియు కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇది శక్తిలో వేగవంతమైన పెరుగుదలకు దారితీస్తుంది మరియు దానిలో వేగంగా తగ్గుతుంది.


మనం రోజూ ఆరోగ్యంగా ఉండటానికి ఆహారం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మనం తినే ఆహారాలు మన శరీర ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. కాబట్టి సమతుల్య ఆరోగ్యానికి, వ్యాధినిరోధక శక్తిని పెంచుకోవడానికి శరీరం ఆరోగ్యంగా ఉండటానికి సరైన ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యం. మనం తినే కొన్ని రకాల ఫుడ్ కాంబినేషన్లు కొన్ని సందర్భాల్లో అలసట, వికారం మరియు ప్రేగు సంబంధిత రుగ్మతలు వంటి నిరంతర ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. సరైన ఆహారం మరియు సరైన సమయంలో తినడం చాలా ముఖ్యం. మనం రెగ్యులర్‌గా తినే పోషకమైన ఆహారాలలో గుడ్లు ఒకటి.ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన ఆరోగ్య ఆహారాలలో గుడ్లు ఒకటి. గుడ్లు చాలా పోషకమైనవి మరియు పూర్తిగా తినవచ్చు. ఎందుకంటే గుడ్లలో ప్రొటీన్లు, విటమిన్లు మరియు మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. గుడ్లలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ప్రోటీన్లు అధికంగా ఉండే గుడ్లు కండరాలను బలోపేతం చేయడమే కాకుండా, గుండె పనితీరుకు తోడ్పడతాయి. దీన్ని తీసుకోవడం వల్ల శరీరంలో ఎనర్జీ నిలవడంతో పాటు రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. మరియు వివిధ రూపాల్లో తీసుకోవచ్చు.కానీ మీరు గుడ్లు సరిగ్గా తీసుకోకపోతే, అనేక సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి మీరు గుడ్లతో పాటు కొన్ని ఆహారాలను తినకుండా ఉండాలి. కొంతమంది మాంసాహారం, పాల ఉత్పత్తులు మరియు కెఫిన్ కలిగిన పానీయాలతో పాటు వాటిని తినడానికి ఇష్టపడతారు. కానీ గుడ్లు కొన్ని పదార్థాలతో తింటే విషపదార్థంగా మారతాయి. అవి ఏమిటో ఈ కథనంలో చూద్దాం.నిమ్మకాయ చాలా మంది ఆహారం రుచిని పెంచడానికి నిమ్మకాయను ఉపయోగిస్తారు. అయితే నిమ్మకాయను గుడ్డుతో కలిపి తీసుకుంటే హానికరం. గుడ్లు తినడానికి ఇష్టపడే వారు గుడ్లు తిన్న తర్వాత నిమ్మకాయ తీసుకోవడం జీర్ణక్రియకు సహాయపడుతుంది, కానీ ఈ పని అస్సలు చేయకూడదు. ఎందుకంటే ఇలా చేయడం వల్ల రక్తనాళాలు దెబ్బతిని గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంది.సోయా పాలుసోయా పాలు మొక్కల ఆధారిత ప్రోటీన్ యొక్క అద్భుతమైన మూలం. అప్పితప్పి గుడ్లతో కలిపి తినకూడదు. ఎందుకంటే ఈ 2 పదార్థాలను కలిపి తింటే శరీరంలో ప్రొటీన్లు వేగంగా పెరుగుతాయి. మీరు అనేక ఆరోగ్య సంబంధిత సమస్యలతో బాధపడవచ్చు. కాబట్టి ఈ రెండింటినీ కలిపి తీసుకోవడం మానేయాలి.టీ గుడ్డును టీతో ఎప్పుడూ తినకూడదు. ఎందుకంటే ఇది అస్సలు ఫుడ్ కాంబినేషనే కాదు. ఈ ఫుడ్ కాంబినేషన్ ప్రపంచంలోనే అత్యుత్తమ కలయిక అయిన టీ మరియు గుడ్లు ఏ ఆహారం కంటే హానికరం. ఈ కలయిక మలబద్ధకం మరియు శరీర అవయవాలకు ఇతర తీవ్రమైన నష్టానికి దారితీస్తుంది. టీతో పాటు గుడ్లు తినడం వల్ల శరీరంలో ప్రొటీన్లు పెరుగుతాయి. కాబట్టి రెండింటినీ కలిపి తీసుకోవడం మానుకోండిచేప మరియు పనీర్‌గుడ్లు చేపలతో తినకూడదు, ఎందుకంటే ఈ రెండింటి కలయిక అసహ్యకరమైన అలెర్జీ ప్రతిచర్యను కలిగిస్తుంది. చేపల మాదిరిగానే పనీర్‌తో కూడిన గుడ్లను తినడం వల్ల శరీరంలో అలర్జీలు మరియు ఇతర రుగ్మతలు వస్తాయి.చక్కెరగుడ్లు తిన్న తర్వాత షుగర్ ఫుడ్స్ తింటారు. ఉదాహరణకు, చాలా మంది టీ లేదా కాఫీ తాగడానికి ఇష్టపడతారు. కానీ ఇది మీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుంది. ఎందుకంటే రెండు పదార్థాలలో అమైనో ఆమ్లం విడుదలైంది మరియు ఇది మానవ శరీరానికి విషపూరితం అవుతుంది, రక్తంలో కణితులు ఏర్పడతాయి.అరటిపండుగుడ్లు తిన్న తర్వాత అరటిపండు తినకూడదు. ముఖ్యంగా జిమ్‌కు వెళ్లేవారు గుడ్లు, అరటిపండ్లు కలిపి తింటే శరీరానికి హాని కలుగుతుంది. అలాగే గుడ్లు తిన్న తర్వాత మలబద్ధకం, గ్యాస్ ఏర్పడటం మరియు పేగు సమస్యలు వంటి అనేక కడుపు సంబంధిత సమస్యలకు కారణమవుతుంది.పంది మాంసంగుడ్లు మరియు బేకన్ కలయికను చాలా మంది ఇష్టపడతారు.

# అసహ్యంగా కనిపించే నెక్ లైన్స్ (మెడ ముడతలను)వదిలించుకోవడానికి సింపుల్ టిప్స్

ఒక వ్యక్తి మెడను చూస్తే చాలు వారి అసలు వయస్సును చెప్పగలరనీ మీరు బహుశా చదివే ఉంటారు. చర్మంలో ముడతలు వృద్ధాప్యం యొక్క అనివార్య సంకేతాలలో ఒకటి. ముఖ్యంగా ముఖం, మెడ మరియు చేతులు వంటి ఎక్కువగా బహిర్గతమయ్యే ప్రదేశాలలో మొదటగా కనిపించేది ముడతలు. పైన పేర్కొన్న ప్రాంతాలలో చర్మం చాలా సున్నితంగా ఉంటుంది కాబట్టి, అవి హానికరమైన జు కిరణాల ద్వారా సులభంగా ప్రభావితమవుతాయి మరియు ఈ పరిస్థితి ఏర్పడుతుంది. దీని కారణంగా, ఈ ప్రాంతాలు త్వరగా వృద్ధాప్య సంకేతాలను సులభంగా చూపుతాయి. ఇంకా మీ క్లెన్సర్, సీరమ్ మరియు మాయిశ్చరైజర్‌లను మీ మెడపైన రాయకపోతే అక్కడ ముడతలు ఏర్పడతాయి.మెడ మీద ముడతలు ఏర్పడటం సాధారణమే అయినప్పటికవి అవి ఎందుకు ఏర్పడతాయి, కారణాలు ఏమిటి, నివారించడానికి ఏం చేయాలి అనే విషయాలను



తెలుసుకోవడానికి మేము నిపుణులను ఆశ్రయించాము. ముడుతలకు చికిత్స ఎలా చేయాలి మరియు అవి ఏర్పడకుండా తీసుకోవల్సి ముందు జాగ్రత్తలు ఏంటో ఈ కథనం ద్వారా తెలుసుకుందాం..సహజ వృద్ధాప్యం మరియు మనం చేసే రోజువారీ కార్యకలాపాల కలయిక వల్ల మెడపై ముడతలు ఏర్పడతాయని తేలింది. "మీ మెడపై క్షితిజ సమాంతర రేఖలు మీ ముఖంలోని ఇతర ప్రాంతాలపై ముడుతలకు కారణమయ్యే అదే కారకాల వల్ల ఏర్పడతాయి" అని బోర్డు-సర్టిఫైడ్ డెర్మటాలజిస్ట్ మరియు న్యూయార్క్ నగరంలోని మౌంట్ సినాయ్ హాస్పిటల్‌లో డెర్మటాలజీకి సంబంధించిన కాస్మెటిక్ మరియు క్లినికల్ రీసెర్చ్ డైరెక్టర్. జాషువా జీచ్నర్, ఓ.ఆ., చెప్పారు. చర్మం బలహీనపడటం, చర్మం కింద కండరాల సంకోచంతో పాటు, చర్మం మడతలు ఏర్పడటానికి దారితీస్తుంది, ఇది కాలక్రమేణా విశ్రాంతి సమయంలో కూడా జరుగుతుంది"మెడపై ముడుతలకు ఇతర కారణాలుఇంకా కాలుష్యం, సూర్యకాంతి, పొగ, వాతవరణంలో దుమ్ము, ధూళి మొదలైనవి చర్మం వృద్ధాప్య ప్రమాదాలను ప్రోత్సహించే కారకాలు. ఇంకా ఈ మధ్య కాలంలో మనం నిత్యం ఉపయోగించే ఎలక్ట్రానిక్ వస్తువులైన మొబైల్, ట్యాబ్ వంటివి చూడటానికి మెడను ఎక్కువగా క్రింది దించి ఉంచడం కూడా ఒక కారణం కావచ్చు. ఇంకా కొన్ని చిన్నిఅనారోగ్య సమస్యలు కూడా కావచ్చు. సాధారణంగా వృద్ధాప్య సంకేతాలను వదిలించుకోవడానికి ప్రయత్నిస్తున్నప్పుడు మనం ముఖానికి ఇచ్చే ప్రాముఖ్యతను మెడ ప్రాంతానికి ఇవ్వడంలో విఫలమవుతాము. వాస్తవానికి, వృద్ధాప్యం యొక్క అత్యంత కనిపించే భాగం అయిన మెడ ప్రాంతానికి ప్రత్యేక శ్రద్ధ అవసరం.మెడ మీద ముడతల వెనుక సైన్స్ముడతలు, ఫైన్ లైన్స్ మొదలైనవి శరీరంలోని ఏ భాగానికైనా రావచ్చు. కొన్ని ముడుతలు శరీరంపై కనిపిస్తాయి మరియు కొన్ని కంటికి కనిపించవు. ముఖం మరియు మెడ తీవ్రమైన ముడతలు కనిపించే అత్యంత సాధారణ ప్రదేశాలు. ముఖ్యంగా కళ్ళు, పెదవులు, బుగ్గలు మరియు మెడ చుట్టూ ఎక్కువ ముడతలు కనిపించవచ్చు. వయసు పెరిగే కొద్దీ మన చర్మం మరింత పెళుసుగా మారుతుంది మరియు దాని స్థితిస్థాపకతను కోల్పోతుంది, దీని వలన ముడతలు వస్తాయి. మరియు శరీరంలో సహజ నూనె ఉత్పత్తి తగ్గుతుంది మరియు చర్మం చాలా పొడిగా వేలాడదీయడం ప్రారంభమవుతుంది.మెడ కుంచించుకుపోవడాన్ని ప్రోత్సహించే అంశాలువృద్ధాప్యం వల్ల సహజంగానే మెడ ముడతలు వస్తాయని పైన చూశాం. కానీ ఇది కాకుండా ఇతర కారకాలు మెడ ముడతలు పడేలా చేస్తాయి. మెడ చుట్టూ ఉన్న కణజాలం చాలా సున్నితమైనది కాబట్టి, సూర్యరశ్మి దెబ్బతినడం మరియు వినాశనం కలిగించే పర్యావరణ కారకాలు ఈ ప్రాంతాన్ని ప్రభావితం చేస్తాయి.మన జీవనశైలి అలవాట్లు మన చర్మాన్ని దెబ్బతీస్తాయి. ముఖ్యంగా ధూమపానం చర్మంపై వృద్ధాప్యం మరియు ప్రతికూల ప్రభావాలను ప్రోత్సహిస్తుంది. ఇది ముడతలు ఏర్పడటానికి మరియు ముందుగా ఉన్న ముడతలు మరింత లోతుగా మారడానికి కారణమవుతుంది. ధూమపానం వల్ల చర్మం రోజూ డీహైడ్రేట్ అవుతుంది. దీంతో చర్మం పొడిబారడంతోపాటు ముడతలు పడే అవకాశం ఉంటుంది.నెక్ లైన్లను ఎలా నిరోధించాలిమీ టెక్ పరికరాలను ఎలివేట్ చేయడంతో పాటు మీరు మీ మెడను నిరంతరం వంచకుండా, వాటిని నిరోధించడంలో సహాయపడే తగిన చర్మ సంరక్షణ ఉత్పత్తులను మీ రొటీన్‌లో ఉపయోగించమని డాక్టర్ జీచ్నర్ సూచిస్తున్నారు. "ముఖ్యంగా రెటినోల్స్, సన్‌స్క్రీన్‌లు, పెప్టైడ్స్, గ్రోత్ ఫ్యాక్టర్‌లు మరియు మీ ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్‌లు వంటి క్రియాశీల పదార్థాలను కలిగి ఉన్న క్రీమ్‌లు" వాడాలి అని ఒఓ మెడికల్ ఔజఅలో బోర్డు సర్టిఫైడ్ డెర్మటాలజిస్ట్ మోర్గాన్ రాబాచ్, ఓ.ఆ. చెప్పారు. "ఉదయం మరియు సాయంత్రం మీ ముఖంపై ఉపయోగించే ఏవైనా క్రీములను మీ మెడపై కూడా ఉపయోగించడం ఉత్తమ ట్రిక్," అని ఆమె జతచేశారు.మెడ ముడుతలకు చికిత్స చేయడానికి అనేక పద్ధతులు ఉపయోగించబడతాయి. వాటిలో ఊ2 లేజర్ చికిత్స ఒకటి. ఈ చికిత్సతో మెడ ముడతలు పూర్తిగా మాయమై, కుంగిపోయిన చర్మం కూడా బిగుతుగా మారుతుంది. దీని కారణంగా, వృద్ధాప్య సంకేతాలు అదృశ్యమవుతాయి.మీరు మీ ముఖం కడుక్కున్నప్పుడు మీ మెడను శుభ్రం చేయడం మర్చిపోవద్దు.




# నితిన్ మూవీ నుంచి రష్మిక తప్పుకోవడానికి కారణం ఇదేనా?



ఈ మధ్య స్టార్ హీరోయిన్లకు ఊహించని షాకులు తగులుతున్నాయి. మొన్నటికి మొన్న గుంటూరు కారం నుంచి పూజా హెగ్డే వెళ్లి పోయింది. ఇప్పుడేమో తాజాగా నితిన్ సినిమా నుంచి రష్మిక కూడా తప్పుకుంది. ఈ మూవీ ని కొంత కాలం క్రితం ప్రకటించారు. డైరెక్టర్ వెంకీ కుడుముల కు ఇది మూడో చిత్రం. గతం లో వెంకీ కుడుముల తీసిన రెండు చిత్రాల్లో రష్మిక నే హీరోయిన్ గా చేసింది. ఛలో భీష్మ ఈ రెండు చిత్రాలు సూపర్ హిట్ గా నిలిచాయి. మూడో సారి ఈ మూవీ చేస్తున్నామని వారు ప్రకటించారు. దీంతో ఈ మూవీ కూడా బ్లాక్ బస్టర్ హిట్ అవతుందని మంచి వీడియోతో హైప్ కూడా ఇచ్చారు. అలాంటిది సడెన్ గా ఈ మూవీ నుంచి రష్మిక తప్పుకోవడం గమనార్హం. రష్మికకు డేట్స్ కుదరడం లేదని అందుకే తప్పుకుందని కూడా చెప్పారు. అయితే ఆమె ఆ మూవీ నుంచి తప్పుకోవడాని కి అసలు కారణం తాజాగా బయట కు వచ్చేసింది. నిజానికి ఈ మూవీ షూటింగ్ లో రష్మిక కొద్ది రోజులు పాల్గొంది. షూట్ లో పాల్గొన్న తర్వాత ఆమె ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకుంది. ఆమె పాత మేనేజర్ కారణంగానే రష్మిక ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకోవాల్సి వచ్చిందని తెలుస్తోంది. గతం లో ఆమె మేనేజర్ తో ఆమెకు మనస్పర్థలు వచ్చాయని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. రష్మిక కి మేనేజర్ గా వ్యవహరించిన కిరణ్ అనే వ్యక్తి ఆమె వద్ద ఆర్థిక మోసానికి పాల్పడ్డాడనే వార్తలు వచ్చాయి. దీని పై రష్మిక ఎప్పుడూ పబ్లిక్ గా మాట్లాడలేదు. కానీ ప్రొఫెషనల్ గా తామిద్దరం విడిపోతున్నట్లు ప్రకటించి వివాదానికి ముగింపు పలకాల ని చూశారు. తామిద్దరి మధ్య ఎలాంటి విభేదాలు లేవని చెప్పే ప్రయత్నం చేశారు. కానీ ఏదో గొడవ వల్లే రష్మిక కిరణ్ ని మేనేజర్ గా తొలగించినట్లు ప్రచారం జరిగింది. అతనే రష్మిక గురించి నిర్మాతలు దర్శకుల వద్ద చెడుగా ప్రచారం చేయడం మొదలుపెట్టాడట. రష్మిక కు టాలీవుడ్ పై ఆసక్తి లేదని బాలీవుడ్ లో సెటిల్ అవ్వాల ని చూస్తోంది అంటూ ప్రచారం చేశాడట. రష్మిక కు బదులు గా శ్రీలీల మృణాల్ ని తీసుకోవాలని అతను సూచించినట్లు తెలుస్తోంది. ఈ విషయం రష్మిక వరకు వెళ్లడంతో ఆమె మనస్థాపానికి గురై ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఆమె స్థానం లో శ్రీలీల ను తీసుకోవడం విశేషం.

# ఆ జాబితాలో విశాల్ కూడా చేరాడోచ్..!



భాష ఏదైనా ఎంతో మంది సింగర్స్ అందుబాటులో ఉన్నారు. కానీ అప్పుడప్పుడు హీరోలతో సంగీత దర్శకులు పాటలు పాడించడం మనం చూస్తూనే ఉంటాం. హీరోలతో సినిమాలో పాటలు పాడించడం వల్ల సినిమాకు అదనపు ప్రచారం లభించడంతో పాటు మంచి బజ్ కూడా క్రియేట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. అందుకే పలువురు సంగీత దర్శకులు హీరోలతో పాటలు పాడించారు. టాలీవుడ్ తో పాటు కోలీవుడ్ లో పలువురు స్టార్ హీరోలు.. మీడియం రేంజ్ హీరోలు పాటలు పాడటం మనం చూశాం. ఇప్పుడు సింగర్ హీరోల జాబితాలో తమిళ స్టార్ నటుడు విశాల్ కూడా చేరాడు. ఆయన మార్క్ ఆంథోనీ సినిమా కోసం పాట పాడటం జరిగింది. ఆ విషయాన్ని అధికారికంగా సోషల్ మీడియా ద్వారా యూనిట్ సభ్యులు వెల్లడించారు. సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ కంపోజ్ చేసిన ఈ పాటకు విశాల్ గాత్రం అయితే బాగుంటుందని.. అంతే కాకుండా సినిమాకు స్టార్ కాస్ట్ పెరగాలి అంటే విశాల్ వంటి స్టార్ పాట పాడితే బాగుంటుందనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నారనే ప్రచారం తమిళ సినీ మీడియా వర్గాల్లో జరుగుతోంది. మార్క్ ఆంథోనీ ఎస్ జే సూర్య ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు. ఇక హీరోయిన్ గా రీతూ వర్మ నటించింది. ఆదిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో ఈ విభిన్నమైన యాక్షన్ ఎంటర్ టైనర్ రూపొందుతోంది. ఈ సినిమాకు ఇప్పటికే ఉన్న బజ్ కి విశాల్ పాట పాడినట్లుగా వస్తున్న వార్తలతో మంచి బజ్ క్రియేట్ అయింది.

# వారిద్దరి పై సామ్ ప్రశంసల వర్షం




టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్ గా తన వృతి.. వ్యక్తిగత విషయాల ను అభిరుచుల ను పంచుకుంటూ ఉంది. తాజాగా సమంత తన సిటాడెల్ డైరెక్టర్స్ రాజ్ అండ్ డీకే ల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. వారిద్దరి పై ప్రశంసలు కురిపిస్తూ వారిద్దరిని కూడా తన బలంగా అభివర్ణించి అందరి దృష్టిని ఆకర్షించింది. బాలీవుడ్ లో మోస్ట్ పాపులర్ దర్శకద్వయం అయిన రాజ్ అండ్ డీకే గతం లో ది ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ ను రూపొందించిన విషయం తెల్సిందే. ఆ సిరీస్ సీజన్ 2 లో సమంత కీలక పాత్ర లో నటించింది. ఆ సమయం లో ఏర్పడిన అనుబంధంతో ప్రస్తుతం సిటాడెల్ ను సమంత ప్రధాన పాత్ర లో రాజ్ అండ్ డీకే లు రూపొందిస్తున్నారు. యాక్షన్ సన్నివేశాల తో పాటు కొన్ని రిస్కీ సన్నివేశాల కోసం సమంత పడే కష్టం గురించి గతం లో రాజ్ అండ్ డీకే లు ఒక ఇంటర్వ్యూ లో మాట్లాడటం జరిగింది. ఇప్పుడు వారి గురించి సమంత సిటాడెల్ షూటింగ్ పూర్తి అయిన సందర్భంగా స్పందించింది. వారితో దిగిన ఫోటో ను షేర్ చేసిన సమంత ఈ ఇద్దరితో వర్క్ చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లుగా పేర్కొంది. ప్రతి విషయం లో ధైర్యం ను కోల్పోకుండా.. ధైర్యంగా పోరాడే శక్తిని ఎప్పుడూ రాజ్ అండ్ డీకే నాకు ఇచ్చారు. వారి సపోర్ట్ కి ధన్యవాదాలు. మీతో వర్క్ చేసినందుకు నాకు అత్యంత సంతృప్తిగా ఉందని చెప్పడంతో పాటు గర్వంగా ఉందని కూడా పేర్కొంది. నా లైఫ్ లో ఎప్పటికి గుర్తుండి పోయే పాత్రను ఇచ్చినందుకు కృతజ్ఞతలు అంది. సమంత దాదాపు ఏడాది పాటు సినిమాలకు సిరీస్ లకు బ్రేక్ తీసుకోబోతున్న విషయం తెల్సిందే. అందులో భాగంగానే సిటాడెల్.. ఖుషి షూటింగ్ లను ముగించింది. మయోసైటిస్ సమస్య సమంత ను ఇంకా కూడా బాధ పెడుతూనే ఉంది. కనుక సమంత పూర్తిగా విశ్రాంతి తీసుకోవడంతో పాటు చికిత్స కోసం ఏడాది పాటు అమెరికా లో ఉండే అవకాశాలు ఉన్నాయి. సిటాడెల్.. ఖుషి ప్రమోషన్స్ కు ఆమె ఉండక పోవచ్చు అనే టాక్ వినిపిస్తోంది.

# హాలీవుడ్ కి సమ్మె సెగ..రోడ్డెక్కిన కార్మికులు..కళాకారులు!

సినిమా ఇండస్ట్రీకి సంబంధించి సమ్మెలు..రాస్తారోకోలా లాంటివి ఎక్కువగా భారతీయ చలన చిత్ర పరిశ్రమలోనే వినిపిస్తుంటాయి. అందులోనూ దక్షణాది నుంచి తెలుగు...తమిళ భాషల్లో తరుచూ ఇలాంటి సమ్మె వ్యవహారాలు తెరపైకి వస్తుంటాయి. సినీ కార్మికులు రకరకాల సమస్యల పై రోడ్లెక్కుతుంటారు. ముఖ్యంగా వేతనాలు పెంపు విషయం లో గిల్డ్ తో ఒప్పందం కుదరని పక్షంలో ఇలాంటి సమ్మెలు తెరపైకి వస్తుంటాయి. అయితే ఇలాంటి వాటి విషయం లో హాలీవుడ్ కూడా తక్కువేం కాదని తెలుస్తోంది. అగ్రరాజ్యం అమెరికా లోనూ ఇలాంటి సమ్మె పోరలు కమ్ముకుంటాయని తాజా ఘటనతో చెప్పొచ్చు. తమ భవిష్యత్తుకు భరోసా కల్పించాలంటూ హాలీవుడ్ సినీ కళాకారులు.. ప్రముఖ నటులు సమ్మె బాట పట్టారు. దాదాపు 1.6 లక్షల మంది సినీ కళాకారులు సభ్యులుగా ఉన్న 'స్క్రీన్ యాక్టర్స్ గిల్డ్' నేతృత్వం లో ఈ సమ్మె జరుగుతోంది. భారత కాలమానం ప్రకారం గురువారం అర్ధరాత్రి సమ్మె ప్రారంభమైంది. 1960 తరువాత హాలీవుడ్ లో ఈ స్థాయి సమ్మె జరగడం ఇదే తొలిసారి. ఓటీటీ విప్లవం తెరపైకి రావడం.. పెరిగిపోతున్న పారితోషికాలు... ముంచుకొస్తున్న కృత్రిమ మేధ ఉపద్రవం వంటికి ఈ సమ్మెకి ప్రధానంగా పురుడు పోసినట్లు తెలుస్తోంది. తమ భవిష్యత్ ని కాపాడుకునేందుకే సమ్మె బాట పట్టినట్టు స్క్రీన్ యాక్టర్స్ గిల్డ్ పేర్కొంది. స్టూడియోలు.. ఓటీటీల తో జరిపిన చర్చలు విఫలమవ్వడంతోనే యూనియన్ రోడ్డెక్కినట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఈ సమ్మె వారం రోజులుగానే జరుగుతోందిట. సినీ రచయితలు పిక్కెట్ లైన్స్లో నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు. తాజాగా వారికి తోడు గా నటీనటులు కూడా రోడ్డెక్కడంతో సీన్ మారింది. హాలీవుడ్ ప్రముఖులు మెరిల్ స్ట్రీప్.. జెన్నిఫర్ లారెన్స్ వంటి వారందరూ సమ్మె బాట పట్టిన కళాకారుల కు మద్దతుగా నిలిచారు. ఓటీటీలు రావడంతో పారితోషికాల్లో కొత పడిందంటున్నారు. అలాగే కృత్రిమ మేధ ప్రవేశంతో సృజనాత్మకత పై ఆధారపడ్డ రంగాల అస్థిత్వానికే ముప్పు వచ్చి పడిందని' స్క్రీన్ యాక్టర్ గిల్డ్ ఓ ప్రకటనలో పేర్కొంది.



# అనీల్ రావిపూడి తో నాగార్జున మీటింగ్!




కింగ్ నాగార్జున కి సరైన కమర్షియల్ సక్సెస్ పడి చాలా కాలమవుతోంది. అందులోనూ 'కింగ్' తరహాలో కామెడీ రోల్స్ చేసింది ఈ మధ్య కాలం లో లేదు. ట్రెండ్ ని ఫాలో అవుతూ కొత్త తరం కథలవైపు అడుగులు వేడయంతో వాటికి దూరమవ్వాల్సి వచ్చింది. మధ్యలో 'బంగార్రాజు' లాంటి సక్సెస్ వచ్చినా కింగ్ లా ట్రెండ్ సెట్ చేయలేకపోయింది. వైవిధ్యమైన ప్రయత్నాలు పేరు తెస్తున్నా! సాధారణ ప్రేక్షకుల కు దూరమవుతున్నామా? అన్న ఆలోచన ఓవైపు ఉంది. ఈ నేపథ్యంలో కొత్త రచయితల్ని సైతం దర్శకులిగా పరిచయం చేసే బాధ్యతలు తీసుకున్నారు నాగ్. ప్రసన్న కుమార్ బెజవాడ తో ఓ సినిమా చేస్తున్నారు. ఇది కమర్షియల్ కంటెంట్ అనే తెలుస్తోంది. ప్రసన్న కుమార్ గతం లో పనిచేసిన హిట్ సినిమాలు చూసి ఈ అవకాశం కల్పించారు. ఈ నేపథ్యంలో తాజాగా అనీల్ రావిపూడి ని లైన్ లోకి తెస్తున్నారా? అన్న విషయంలో వెలుగు లోకి వస్తోంది. ఇటీవలే అనీల్ రావిపూడి అన్నపూర్ణ స్టూడియ లో నాగార్జునతో సమావేశంమైనట్లు తెలిసింది. ఇద్దరి మధ్య స్టోరీకి సంబంధించి డిస్కషన్ కి జరిగిందని వినికిడి. అయితే ఇక్కడ ఛాయిస్ తీసుకుంది నాగార్జున అట. ఆయనే నేరు గా అనీల్ కి ఫోన్ చేసి పిలిపించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య భేటి జరిగినట్లు తెలుస్తోంది. ఇక అనీల్ సక్సెస్ ట్రాక్ గురించి చెప్పాల్సిన పనిలేదు. హిలేరియస్ ఎంటర్ టైనర్లకు పెట్టింది పేరులా అనీల్ దూసుకుపోతున్నాడు. కామెడీ రోల్స్ రాయడం ఆయన కు కొట్టిన పిండి. ఎలాంటి హీరోతోనైనా అద్భుతమైన కామెడీ పండించగలడు. తన లో ఆ కామెడీ టైమింగ్ నచ్చే సూపర్ స్టార్ మహేష్ సైతం 'సరిలేరు నీకెవ్వరు' సినిమా చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నాగార్జున కూడా అనీల్ తో కింగ్ రేంజ్ లో కామెడీ ఎంటర్ టైనర్ ఏదైనా ప్లాన్ చేస్తున్నారా? అన్న సందేహం బలపడుతోంది. శ్రీనువైట్ల తర్వాత నాగార్జునకి సరైన కామెడీ హిట్ ఇచ్చే దర్శకుడు తారసపడలేదు. ఆయనకు అవకాశాలు తగ్గిన తర్వాత అనీల్ లాంటి వాళ్లు సీన్ లోకి రావడంతో సీనియర్లు దూరమయ్యారు. మళ్లీ ఇంత కాలానికి అనీల్ రూపం లో ఓ యంగ్ మేకర్ వచ్చాడు.

# ఇండస్ట్రీని వదిలేసానని ఫీలైపోతున్న గండు చీమ భామ!

ఒకప్పుడు హాట్ బ్యూటీగా ఓ వెలుగు వెలిగిన అంకిత సుపరిచితమే.'లాహిరి లాహిరి లాహిరిలో'...'ధనలక్ష్మి ఐలవ్ యూ'..'ప్రేమలో పావని కళ్యాణి' లాంటి ఎన్నో చిత్రాలతో ప్రేక్షకుల్ని మెప్పించింది. ఇక 'సింహాద్రి' సినిమా అమ్మడి కెరీర్ కి అతి పెద్ద టర్నింగ్ పాయింట్. చీమ చీమ పాటలో ఎన్టీఆర్ సరసన ఇద్దరు భామలు ఆడిపాడిన అంకిత ప్రధానంగా హైలైట్ అయింది. అప్పడి నుంచి అమ్మడిని గుండు చీమ బ్యూటీ అంటూ అభిమానులు ముద్దుగా పిలచుకునే వారు. ఆ సక్సెస్ తో కొన్నాళ్ల పాటు బిజీ నాయికగా కొనసాగింది. అయితే 2009 తర్వాత అమ్మడు కనుమరు గైపోయింది. అప్పుడే ఆమె నటించిన 'పోలీస్ అధికారి' అనే సినిమా రిలీజ్ అయింది. అది రిలీజ్ అవ్వడం...అంకిత ఇండస్ట్రీలో కనబడకుంటా పోయింది. ఆ తర్వాత పెళ్లి చేసుకుని అమెరికాలో స్థిరపడింది. అయితే ఈ విషయాలేవి మీడియాలో పెద్దగా ఫోకస్ కాలేదు. సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్స్ అందుబాటులోకి వచ్చిన వాటి ద్వారా కూడా తన అప్ డేట్స్ వేటిని ఇవ్వలేదు. అంకిత తరం నటీమణులు కొందరు సెకెండ్ ఇన్నింగ్స్ కొనసాగించిన అంకిత మాత్రం వివాహం తర్వాత కుటుంబ జీవితానికే అంకితమైంది. తాజాగా కొన్ని సంవత్సరాల తర్వాత మళ్లీ మీడియాలో కనిపించడం ఇదేతొలిసారి . ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ఎలా ముగిసిందో చెప్పుకొచ్చే ప్రయత్నం చేసింది." అప్పట్లో విజయేంద్ర వర్మ' సినిమాపై నేను ఎన్నో ఆశలు పెట్టుకున్నా. కానీ అది ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. ఆ చిత్రం హిట్ అయి ఉంటే నేను ఇండస్ట్రీలో ఉండేదాన్ని. చిత్ర పరిశ్రమలో సక్సెస్ ఉంటేనే కెరీర్ ముందుకు సాగుతుంది. ఆ తర్వాత చేసిన సినిమాలేవి సక్సెస్ కాలేదు. వాటిపై నేను అంత నమ్మకం పెట్టుకోలేదు. ఆశించిన సినిమా మాత్రం ఫలితాలు తారుమారు చేసింది' అని తెలిపింది. 2004లో అంకిత నటించిన 'విజయేంద్ర వర్మ' తరువాత'మనసు మాట వినదు'.. 'రారాజు' సినిమాలు చేసింది. అంకిత విశాల్ జగపతి అనే వ్యాపారవేత్తను వివాం చేసుకుని అమెరికాలోని న్యూజెర్సీలో స్థిరపడ్డారు. ఆ దంపతులకు ఇద్దరు అబ్బాయిలు.

## అమావాస్య సందర్భంగా కార్య సిద్ధి ఆంజనేయ స్వామికి సిందూరార్చన.



కర్నూలు జూలై 15 విభారె న్యూస్.సోమవారం అమావాస్య సందర్భంగా సూర్యనారాయణ స్వామి దేవాలయంలో శ్రీ కార్యసిద్ధి ఆంజనేయ స్వామికి శత్రు నివారణ, బాలగ్రహ దోష నివారణ, శని గ్రహ దోష నివారణ, బుద్ధి,బలం,యశో,ధైర్యం, కార్యసిద్ధి, కొరకు ఉదయం 10 గంటలకు సింధూరార్చన జరుగును. పూజలో పాల్గొన్న భక్తులకు ఆంజనేయ స్వామి డాలరు సింధూరం ప్రసాదంగా ఇవ్వబడును.రుసుము 250-/సంప్రదించవలసిన నెం:అశోక్ కుమార్ ఆచార్యులు 9032577369 దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు:8896123777.

### సోమవారం ఆషాఢ అమావాస్య సందర్భంగా సూర్య నారాయణ స్వామి దేవాలయంలో చండీ హోమం.

కర్నూలు జూలై 15 విభారె న్యూస్.సోమవారం ఆషాడ అమావాస్య సందర్భంగా శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ఉదయం 9 గంలకు నవగ్రహ, లక్ష్మి గణపతి, మూల మంత్ర సహిత చండీహోమం నిర్వహించబడును.ఈ చండీహోమం చేసుకోవటం వలన సమస్త శతృ, రుణ, రోగ,బాధలు తొలగి సకల కార్య జయం కలుగుతుంది.అమ్మవారి అనుగ్రహం వలన ఆయురారోగ్య ఐశ్వర్యములు సిద్ధించి చండీ పరదేవత అనుగ్రహం కలుగుతుంది.

హోమం ప్రధానంగా :- 4000/-

సంకల్పం :- 116/-

సంప్రదించవలసిన నెం. డి.లక్ష్మినరసింహ శర్మ.8008774086 దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు:8896123777.

### శ్రీశైల మల్లన్న దేవాలయంలో అన్న ప్రసాద వితరణ కు విరాళం అందజేసిన హైదరాబాద్ వాస్తవ్యులు.



శ్రీశైలం జూలై 15 విభారె న్యూస్.శ్రీశైలం లో శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి దేవాలయం లో భక్తులకు ప్రతినిత్యం జరిగే అన్న ప్రసాద వితరణ కు హైదరాబాద్ వాస్తవ్యులు కే.సుబ్బారావు రు.1,00,001 లు ను అన్నదాన విభాగం సహాయ కార్యనిర్వహణాధికారి ఏ. కె. దన్ పాల్ కు అందజేయడం జరిగింది.

## ఎస్. లింగంగిన్నెలో జగనన్న సురక్ష కార్యక్రమం

ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 15 విభారె న్యూస్:- ఆళ్లగడ్డ మండలంలోని ఎస్ లింగందిన్నే గ్రామ సచివాలయనీ పరిధిలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం ఎంపీడీవో మహబూబ్ ఖాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ సిబ్బంది చేతుల మీదుగా కుల, నివాస, ఆదాయ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం కింద ప్రతి ఒక్కరికి ఉచితంగా కుల, నివాస, ఆదాయ, జనన మరణ ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరుగుతుందని కావలసినవారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామ వైకాపా నాయకులు, వాలంటీర్లు, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి పదివేల కోట్ల రూపాయలు కేటాయించాలి

**ఈ నెల 26 నుండి 31 వరకు సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న మహా పాదయాత్ర లో ప్రజలు భాగస్వాములు కండిప్రజలకు సిపిఎం విజ్ఞప్తి**



కర్నూలు, జులై 15విభారె న్యూస్ :ఈనెల 26 నుండి 31 వరకు జిల్లా సమగ్రాభివృద్ధి కొరకు జరుగుతున్న పాదయాత్ర లో ప్రజలు భాగస్వాములు కావాలని సిపిఎం ప్రజలకు విజ్ఞప్తి చేశారు కర్నూలు నగరంలో రెండవ రోజు సిపిఎం పార్టీ పాదయాత్ర పంప్ హౌస్ నుండి ప్రారంభమై గూడెం,యల్ ఐ సి కాలనీ యస్ బి ఐ కాలనీ,సీతారాం నగర్ ,పీవీ నగర్ ,ఇల్లూర్ నగర్ , ఇందిరాగాంధీ నగర్,చల్లావారివీధి, తిలక్ నగర్ ,శివయ్య నగర్, బళ్లారి చౌరస్త,బాబాభృంధవాన్ నగర్ లలో పాదయాత్ర చేయడం జరిగింది. ఈ పాదయాత్రకు వి.శంకర్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నగర కార్యదర్శి టి .రాముడు కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. సాయిబాబా ఆర్ .నరసింహులు మాట్లాడుతూ కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పదివేల కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు కర్నూలు నగరంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మించాలని కర్నూలు నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం బళ్లారి చౌరస్తా నుండి నంద్యాల చెక్ పోస్ట్ వరకు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ఇందిరమ్మ,జగనన్న కాలనీలలో మౌలిక వసతులు కల్పించి ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షలు ఇవ్వాలని కోరారు జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి ఆగిపోయిందని అన్నారు కర్నూలు నగరంలో పారిశుద్ధ్య వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని సిబ్బంది లేక అనేక వార్డులలో చెత్తాచెదారం పేరుకు పోతున్నాయని తెలిపారు కర్నూలు కార్పొరేషన్ సిబ్బందిని పెంచాలని డిమాండ్ చేశారు పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలు ప్రజలు కొనలేని పరిస్థితుల్లో ఉన్నాయని తెలిపారు ఇంటి పన్నులు ,కరెంటు బిల్లులు, గ్యాస్, కూరగాయల ధరలు నిత్యవసర వస్తువులు పెరిగి సామాన్యులు బ్రతకడమే బారంగా మారిందని అన్నారు కర్నూలు జిల్లా అభివృద్ధి కావాలంటే సిపిఎం పార్టీ పాదయాత్రలో ప్రజలందరూ కూడా పాల్గొని తమ మద్దతును తెలియజేయాలని తెలిపారు పాదయాత్రలో సిపిఎం పార్టీ నాయకులు కె .సుధాకరప్ప.సి. చలపతి .యస్.మహమ్మద్ రఫీ. కె .ప్రభాకర్ .యస్.ఉశేన్ బాషా, సి.శేషాద్రి,యం.భాస్కర్ .యస్.రోశయ్య.ఏ. శ్రీనివాసులు. మహిళ నాయకు రాళ్ళు కె. అరుణమ్మ .పి.నోమేశ్వరీ . సావిత్రి ,శిరీషా, పార్టీ ప్రజాసంఘాల కార్యకర్తలు పాల్గొన్నా.

## ఆళ్లగడ్డలో మద్యం దుకాణాలు తనిఖీ చేసిన జిల్లా ఎక్సైజ్ అధికారి ఎం రవి కుమార్ రెడ్డి

**మద్యం దుకాణాలు సమయపాలన పాటించాలి ఎక్సైజ్ జిల్లా అధికారి ఎం రవి కుమార్ రెడ్డి**




ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 15 విభారె న్యూస్:-రాష్ట్ర ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా డిస్టిక్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రవికుమార్ రెడ్డి సిబ్బంది శనివారం ఆళ్లగడ్డ పట్టణంలోని కోయిలకుంట్ల రోడ్డు సర్కిల్, నిమ్మకాయల మండి ఎదురుగా ఉన్న మరియు ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న మద్యం దుకాణాలలో తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం దుకాణాల్లో నిర్ణీత ధరకు మద్యం అమ్మకాలు మరియు అడిగిన మద్యం బ్రాండ్లు అమ్మకాలు మద్యం స్టాక్ తనిఖీలు నిర్వహించి మద్యం దుకాణం సూపర్వైజర్లు మరియు సేల్స్ మేన్ లకు అమ్మకాలు మరియు స్టాక్ విలువలకు సంబంధించిన విధి విధానాల గురించి సూచించినట్లు మరియు మద్యం దుకాణం లో పనిచేసే సిబ్బంది రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సమయాలను పాటించాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని అలాగే కొద్ది మంది సిబ్బంది రాత్రివేళలో సమయాపాలన పాటించలేదన్న ఫిర్యాదులు అందుతున్నాయని అట్టి వారిని గుర్తించి విచారించి చర్యలు తీసుకుంటామన్నారు మద్యం దుకాణాల్లో బాటిల్ టు బాటిల్ తనిఖీ చేయడం వల్ల సంబంధిత సిబ్బంది ఎలాంటి పొరపాటు చేయడానికి ఆస్కారం లేకుండా తనిఖీలు చేయడం జరిగిందన్నారు ఆన్లైన్ యాప్ ద్వారా నిల్వగల స్టాక్ ను సిబ్బంది సహాయంతోనిశితంగా పరిశీలించామన్నారు అలాగే ప్రభుత్వం మద్యం దుకాణాల్లో డిజిటల్ అమ్మకాలు పూర్తిగా పారిదర్శకంగా నిర్వహిస్తున్నామని మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపులు ప్రక్రియను రెండు నెలల క్రితమే ప్రవేశపెట్టి సక్రమంగా అమలు చేస్తున్నామన్నారు. అన్ని మద్యం దుకాణాల్లో ఏపీ ఆన్లైన్ ఏపేటీఎం ద్వారా డిజిటల్ చెల్లింపులు ప్రక్రియ నిర్వహిస్తున్నామన్నారు. మరికొన్ని దుకాణాల్లో ఎస్బిఐ ఈజి ట్యాబ్ ద్వారా డిజిటల్ చెల్లింపు నిర్వహిస్తున్నామన్నారు ప్రభుత్వ మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపు తో పాటు నగదు చెల్లింపులను కూడా అనుమతిస్తున్నామని పేదలు తక్కువ ధర ఉన్న మద్యం కొనుగోలు చేసేందుకు గాను నగదు చెల్లింపులు కూడా అవకాశం కల్పిస్తున్నామని ఎందుకంటే వారి వద్ద డిజిటల్ చెల్లింపులు చేసేందుకు తగిన స్మార్ట్ ఫోన్ యూపీఐ యాప్ లు ఉండవు కాబట్టి నగదు చెల్లింపులకు కూడా అనుమతిస్తున్నామని అలాగే అన్ని మద్యం దుకాణాల్లో డిజిటల్ పేమెంట్స్ మరియు స్వైపింగ్ పేమెంట్స్ ఏర్పాటు చేయడమైనదని కావున వినియోగదారులు డిజిటల్ పేమెంట్స్ వినియోగించుకోవలసిందిగా జిల్లా అధికారి రవికుమార్ రెడ్డి తెలిపారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ సిఐ అస్లాం బేగ్ కానిస్టేబుల్ ఎం ఆంజనేయులు మరియు మద్యం దుకాణం సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాధార పంటలు మాత్రమే వేసుకోండి

**జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్**



నంద్యాల మా ప్రతినిధి జూలై 15 విభారె న్యూస్ :-వర్షా బావ పరిస్థితుల దృష్ట్యా కెసి కెనాల్, తెలుగు గంగ, ఎస్సార్ బీసీ ఆయుకట్టుదారులు ఈ ఖరీఫ్ సీజన్ లో వర్షాధార పంటలు మాత్రమే వేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సంవత్సరం 2023 ఖరీఫ్ సీజన్ మొదలైనప్పటి నుంచి కృష్ణా, తుంగభద్ర నదులలో నీటి ప్రవాహం లేనందున, అలాగే శ్రీశైల జలాశయంలో ప్రస్తుత నీటి నిల్వలను దృష్టిలో ఉంచుకొని కెనాల్, తెలుగు గంగ, ఎస్సార్ బీసీ ఆయుకట్టుదారులు వర్షాధార పంటలు మాత్రమే వేసుకోవాలని ఆయన సూచించారు. తొందరపడి వరి పంటలు వేసుకో రాదని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. నదులలో ఇన్ ఫ్లో ఆధారంగా తుంగభద్ర, శ్రీశైలం జలాశయాల నుంచి నీరు చేరిన పిదప ఖరీఫ్ పంటలకు నీటి సరసరాపై సాధ్యసాద్యాలను ఐఎబి సమావేశంలో తీర్మానించి రైతన్నలకు తెలియజేస్తామని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## శానిటేషన్ పై ఆశ్రద్ధ చూపొద్దు

**---రవి చంద్రా రెడ్డి మున్సిపల్ కమిషనర్.**

నంద్యాల మా ప్రతినిధి జూలై 15 విభారె న్యూస్ శనివారం నూనెపల్లె ఫ్లైవోవర్ బిడ్జ్ డ్రైనేజీ వ్యవస్థను . ఉడుమార్పురం సచివాలయాన్ని తనిఖీలు చేశారు . సచివాలయ సిబ్బంది తో శానిటేషన్ పై అశ్రద్ధ చూపొద్దని కమిషనర్ రవి చంద్రా రెడ్డి అన్నారు.. కమిషనర్ మాట్లాడుతూ వార్డు సచివాలయ సిబ్బందితో ప్రభుత్వానికి రావాల్సిన రాబడిని కచ్చితంగా వసూలు చేయాలని సూచించారు. డ్రైనేజీ క్లీనింగ్ .సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. కమిషనర్ రవిచంద్రా రెడ్డి వెంట , మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి , శానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మి నారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రశ్నిస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయి

**-సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి**





ఎమ్మిగనూరు టౌన్ జూలై 15 విభారె న్యూస్:-రాష్ట్రంసమస్యల వలయంగా మారిందని ప్రజలు ప్రశ్నిస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి అన్నారు.శనివారం స్థానిక తేరుబజారు నందు జీపు జాత కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధిని కోరుతూ జీపు జాత కార్యక్రమం జూలై 26న ఆదోని నుండి ప్రారంభమై జూలై 31 న కర్నూలు కలెక్టరేట్ వరకు సాగుతుందని అక్కడ మహా ధర్నా చేస్తామని అన్నారు.కర్నూలు జిల్లా విభజన తర్వాత కరువు జిల్లాగా మారిందని మహాపాదయాత్రలో పట్టణ, గ్రామాలలో ప్రజల సమస్యలు తెలుసుకుని అక్కడి సచివాలయాలలో వినతి పత్రాలు ఇస్తూ యాత్ర సాగుతుందన్నారు.ఆదోని, ఎమ్మిగనూరు మధ్యలో టెక్స్టైల్ పార్కు ఏర్పాటు, ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణం, గురు రాఘవేంద్ర ఎత్తిపోతల పథకం, మంత్రాలయం, నాగులదిన్నె ,సుంకేసుల రహదారి వేయాలని, ఎమ్మిగనూరు లెదర్ సొసైటీ పునః ప్రారంభం తదితర సమస్యలపై గళమెత్తుతామన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు రాధాకృష్ణ, నారాయణ,ఆనంద్ బాబు, ఎమ్మిగనూరు మండల కార్యదర్శి హనుమంతు, రాముడు, లక్ష్మినరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ సచివాలయాలలో ప్రతిరోజు స్పందన

ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 15 విభారె న్యూస్ : ఆళ్లగడ్డ మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలలో స్పందన కార్యక్రమం ప్రతిరోజు ఉ ంటుందని ఎంపీడీవో మహబూబ్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం 3:00 నుండి సాయంత్రం 5 గంటల వరకు స్పందన కార్యక్రమం నిర్వహిస్తారని ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం గ్రామ సచివాలయాలకు వెళ్లి ఇవ్వాలన్నారు. వారి అర్జీలు పరిశీలించి వెంటనే వాటిని రిజిస్టర్ చేసి రసీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. సమస్యలను కూడా త్వరలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఒకవేళ అర్జీని సంబంధిత సచివాల సిబ్బంది తీసుకోకపోతే ఎంపీడీవోకు ఫిర్యాదు చేయాలన్నారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 15 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వరూప నగర్లో నీ వేద ఫిజియో క్లినిక్ లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ ఎ విస్ హాస్పిటల్ మరియు వేద ఫిజియో ఆళ్లగడ్డ ఆధ్వర్యంలో బోదకాలు, లెగ్ అల్సర్స్, వెరికోస్ వెయిన్స్ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని ఆళ్లగడ్డ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### కోసిగి నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సతీష్ కుమార్.

కోసిగి జులై 15 విభారె న్యూస్.కోసిగి యస్ఐగా బి.సతీష్ కుమార్ శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు నూతన బాధ్యతలు స్వీకరించారు.ఆదోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుండి కోసిగికి బదిలీపై రావడం జరిగింది.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**